




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
ఆదివారం, 03 ఆగస్టు 2025
పేజీలు 15


# మేడా ఫణి ఇవేం పాడు పనులు!?

(కథనం-2)

- తెప్పలు తెప్పలుగా తెరపైకి బాధితులు
- మేడా కులానికి కళంకితుడిగా సమాజంలో వ్యవహారాలు
- మేడాకు న్యాయస్థానం ఛీవాట్లు..
- బాధితులకు భరోసా..








# మోసగాడు!

**అనంతపురం, మేజర్ న్యూస్ :** మోసగాడు.. ఆ స్టువర్టుపురం దొంగలనే మించిపోయాడు. జనాన్ని ఎలా మోసం చేయాలో దొంగలతో ట్రైనింగ్ తీసుకున్నాడో దొంగల గురువుతో తర్ఫీదు పొందాడో తెలియదు కానీ దొంగలకే దొంగ గజదొంగల ఈ మోసగాడు అనంతలో తయారయ్యాడని తెలిసింది. నికార్సైనా డైమండ్ లాంటి ఆ కులాన్ని అడ్డంపెట్టి పరుల సొమ్ముతో పాపారాయుడు అవతారం ఎత్తాడని తెలుస్తోంది. ఇతని మేడిపండు వ్యవహారం మొత్తం కులాన్నే సందిగ్ధంలోకి పడు స్తోందని పలువురు అదే కులస్తులు ఆవేదన చెందుతున్నారు. ఇతని చేత ఆర్థిక దోపిడీకి గురైన వారిలో అధిక శాతం ఆ కులుస్తులే ఉండడం గమ నార్హం. ఇదే విషయాన్ని మేజర్ న్యూస్ జూలై 31న మేడా వారి పంగనామాలు అంటూ ఉమ్మడి అనంతపురం జిల్లా ఎడిషన్‌లో ప్రముఖంగా ఒక కథనాన్ని ప్రచురించింది. ఈ కథనంలో స్పష్టంగా ఆయన చేత ఆర్థికంగా బాధించబడిన బాధితులు తెరపైకి వస్తున్నారని, మరికొందరు పోలీ సులను ఇంకొందరు కోర్టును ఆశ్రయిస్తున్నారని తెలియజేశాము. మేజర్ న్యూస్ చెప్పిన ప్రకారమే మేడా ఫణి బాధితులు ఒక్కొక్కరు వెలుగులోకి వస్తున్నారు.

మిగతా 4లో

# అన్నదాత సుఖీభవ

- పీఎంకిసాన్ పథకం" మొదటి విడత ప్రారంభం
- ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



కూడేరు మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించిన "అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం" 2025 – 26 మొదటి విడత ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, తహసీల్దార్ మహబూబ్ భాష, సర్పంచ్ లాలితమ్మ, ఎడిఏ అల్తాఫ్ భాష, మండల వ్యవసాయ శాఖ అధికారి శివకుమార్, మాండల కన్వీనర్ మురళి, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో ఇచిన హామీలలో భాగంగా నేడు ముఖ్యమంత్రి దర్శి నుండి అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ నిధులను విడుదల చేశారన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద 2,75,642 మంది రైతులకు రూ.192.95 కోట్ల లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. ఇందులో పీఎం కిసాన్ కింద రూ.55.13 కోట్లు, అన్నదాత సుఖీభవ కింద రూ.137.82 కోట్లు వెరసి రూ.192.95 కోట్లను రైతుకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఈ పథకం

మిగతా 2లో






## బళ్లారి రాఘవ జీవిత తత్వం

# యువతకు ఆదర్శం

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** నాటకరంగ మహానీ యుడైన బళ్లారి రాఘవ జీవిత తత్వం యువతకు ఆదర్శం కావాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు శ్రీ బళ్లారి రాఘు వ 145వ జయంతి మహెూత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పాల్గొని శ్రీ బళ్లారి రాఘవ చిత్ర పటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు నాటక రంగానికి బళ్లా రి రాఘవ నటుడిగా మాత్రమే కాకుండా సమాజ మార్పుకు కృషిచేసిన మేధావిగా, వక్తగా, రచయితగా, దాతగా ఆయన పేరు చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో 1880 ఆగస్టు 2న జన్మించిన బళ్లారి రాఘవ చిన్న వయస్సులోనే నాటక రంగంలో అడుగుపెట్టి, తన అభినయం, వాక్చాతుర్యంతో ప్రేక్ష కులను మంత్రము గ్ధులను చేశారని తెలిపారు. హరిశ్చంద్ర, పాదుకా పట్టాభిషేకం, సావిత్రి, బృహన్నల, రామరాజు చరిత్ర, రామదాసు, తప్పెవ రిది, సరిపడని సంగతులు ..ఆయనకు బాగా పేరు తెచ్చిన నాటకాలు. వారి అభినయానికి గాంధీ కూడా మెచ్చుకు న్నారు. నాటకరంగం కోసం సంపాదించిన ధనాన్ని ప్రజల శ్రేయస్సు కోసం ఖర్చు చేసిన మహెూన్నత వ్యక్తి రాఘవ అన్నారు. నటుడిగా

మిగతా 2లో



## గోనబావిలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం



గుమ్మగట్ట,మేజర్ న్యూస్ : రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు గుమ్మగట్ట మండలం గోనభావి గ్రామంలో తెలుగు దేశం పార్టీ కాంట్రాక్టర్ దుర్గేష్ వారి సన్నిహితులతో కలిసి సుపరి పాలనలో తొలి అడుగు శనివారం ఉదయం కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఏడాదిలో తల్లికి వందనం ప్రతి విద్యార్థికి 15000, ఎన్టీఆర్ భరో పెన్షన్లు, యువతకు ఉద్యోగాలు, దీపం పథకం, రైతు సంక్షేమ మహిళకు ఉచిత బస్సు ప్రయాణం వచ్చే నెల ఆగస్టు 15 నుండి ప్రారంభించే కార్యక్రమం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, ఈ ఏడాదిలో రాష్ట్రానికి తెచ్చిన కంపెనీలు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాల అందించి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు మారన్న, గౌడ, హనుమన్న, పాపారాయుడు, తలారి తిప్పేస్వామి, తిప్పేరుద్ర, గోపాల్, హనుమంతప్ప తదితరులు పాల్గొన్నారు.

## మూసి ఉన్న ప్రభుత్వ మిల్క్ డెయిరీలో జనరేటర్ పాల ట్యాంకుల దొంగతనం



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని రూరల్ పరిధిలో మూసి ఉన్న ప్రభుత్వ మిల్క్ డైరీలో శిక్షావలి, సింహాద్రి, మనోహర్, ముగ్గురు దొంగలు పక్కా ప్లాన్ వేసి దోచుకున్నారు. ప్రభుత్వం మిల్క్ డైరీ అధికారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రూరల్ సి ఏ శేఖర్ గతంలో ఇక్కడ పనిచేసిన వారిని విచారణ చేసి నిందితులు ముగ్గురుని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 70 పాల కాన్లు ఒక జనరేటర్ ని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసి రిమాండ్ తరలించారు

## ముర్రుపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం

### – తల్లిపాల వారోత్సవంలో సీడీపీఓ పద్మావతి



రాయదుర్గం, మేజర్ న్యూస్: బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించడం బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని ఐసీడీఎస్ సీడీపీఓ ఎ. లీలా పద్మావతి అన్నారు. అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవంలో బాగంగా పట్టణం లోని పద్మావతి బస్తీలోని అంగన్ వాడీ కేంద్రంలో సూపర్వైజర్ నాగరత్నమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లులు, కిశోర బాలికల అవగాహన సదస్సుకు సీడీపీఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరునెలలు నిండే వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఆరు నెలల తరువాత అంగన్ వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన జరిపించి, తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారాన్ని అందించాలని తెలిపారు. బిడ్డలకు ఎలాంటి పరిస్థితుల్లోను డబ్బా పాలు ఇవ్వకూడదని తెలిపారు. తల్లిపాలే బిడ్డకు అమృతం అని, ఆరు నెలల తర్వాత తల్లి పాలతో పాటు రెండు సంవత్సరాల వరకు బిడ్డకు బలవర్ధకమైన ఆహారం అందిస్తే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటుందని తెలిపారు. అలాగే వెయ్యి రోజుల శిక్షణ గురించి ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త రోజ, హెల్పర్ గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

### విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

### తెదేపా సీనియర్ నాయకుడు కల్యం తిప్పేస్వామి

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని తెదేపా సీనియర్ నాయకుడు కల్యం తిప్పే స్వామి అన్నారు.. మండలంలోని కల్యం గ్రామంలోనే ఉన్నా ప్రాథమిక పాఠశాలలో పనిచేసి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు కల్యం గ్రామస్తులు, తెదేపా నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా తెదేపా సీనియర్ నాయకుడు, మాజీ మండల కార్యదర్శి కల్యం తిప్పేస్వామి మాట్లాడుతూ క్రమశిక్షణతో కలిగిన విద్య అవసరమన్నారు. క్రమశిక్షణ, సమయపాలన అలవర్చుకుంటే , విద్యార్థులకు విద్యాబుద్ధులు వస్తాయన్నారు.. అంతేకాకుండా గతంలో తమ గ్రామంలో పనిచేసి నేడు బదిలీపై నలుగురు ఉపాధ్యాయులు సుమతి, రమేష్, అనంత కృష్ణ, మంజునాథ్, బదిలీపై వెళ్లారు.. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యాబుద్ధులు నేర్పించారన్నారు... అనంతరం ఉపాధ్యాయులను తిప్పే స్వామి, పరమేష్, మాజీ సర్పంచ్ పరమేష్, పంచర్ గంగన్న , ఆర్డిటి ఉపాధ్యాయుడు రంగా, గ్రామస్తులు హెచ్‌ఎం మంజుల పాల్గొన్నారు.



# అన్నదాత సుఖీభవ

**మొదటి పేజీ తరువాయి**

కింద పెద్దఎత్తున రైతులకు ఆర్థిక సహకారం అందించడం జరుగుతోం దన్నారు. అర్హత కలిగిన ప్రతి రైతుకు ఈ పథకం కింద లబ్ధి చేకూర్చడం జరుగుతోందని, ఇందులో ఏవైనా సమస్యలు ఉంటే మాకు తెలపాలని, వాటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున రైతులకు మేలు చేకూరేలా మన రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏడాదిలో మూడు విడతల్లో 14 వేల రూపాయలు, కేంద్ర ప్రభుత్వం 6 వేల రూపాయలను వెరసి మొత్తం 20 వేల లబ్ది చేకూరుస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన 13,500 రూపాయల కన్నా మిన్నగా కూటమి ప్రభుత్వం 20వేల రూపాయలు ఇస్తోందని తెలిపారు. రైతుల ఈకేవైసి పెండింగ్ లేకుండా పూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెం గ్రామం నుండి మొదటి విడత 2025– 26 నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశారన్నారు. ఈ పథకానికి ముఖ్యంగా సన్నకారు, చిన్న రైతులు, దేశీ కౌలురైతులు, పీఎం కిసాన్ ప్లాన్‌లో ఉన్న వారు అర్హులన్నారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద కూడేరు మండలంలోని 9,454 మంది రైతులకు 6.62 కోట్ల రూపాయల మెగా చెక్కును ఇంచార్జి జిల్లా కలెక్టర్, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బళ్లారి రాఘవ జీవిత తత్వం యువతకు ఆదర్శం

**మొదటి పేజీ తరువాయి**

మాత్రమే కాకుండా సమాజ సేవా దృక్పథం కలిగిన వ్యక్తిగా ఆంగ్లవాదులకు వ్యతిరేకంగా ఉద్య మించటంలో, మహి ళల విద్యకు ప్రాధా న్యత ఇవ్వడంలో, తెలుగు సాహిత్యా భివృద్ధికి నూతన ఒరవడి తెచ్చిన మహానుభావులలో ఒకరిగా గుర్తింపు పొందారన్నారు. ప్రతి విద్యార్థి బళ్లారి రాఘవ జీవితం నుం చి తాము నేర్చుకోవల సిన పాఠాల్ని తెలుసుకోవాలి. ఆయన జీవితం, నేటి యువ తకు మార్గదర్శకంగా నిలవాలి అని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో టూరిజం ఇంచార్జి, డీఆర్డీఏ పిడి నరసయ్య, కలెక్టరేట్ ఏవో వెంకట నారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన పథకాలలో అన్నదాత సుఖీభవ పథకానికి కేంద్రం 2వేలు, రాష్ట్ర ప్రభుత్వం 5వేలు మొత్తం కలిపి రూ. 7వేలు ఎన్డీఏ కూట మి ఏదైతే అధికారం లోకి వచ్చిన తర్వాత 13500 కంటే 20,000 ఇచ్చి రైతులను ఆదుకుం టామని హామీ ఇచ్చినటువంటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం హామీ నెరవేర్చడం జరిగిందని నాయ కులు పేర్కొన్నారు. రైతులలో సంతోషం నింపడానికి అన్నదాత సుఖీభవ పథకానికి విడుదల చేసిన సందర్భంగా ఓబుల దేవరుచెరువు లోని అంబేద్కర్ సర్కిల్ నందు భారతీయ జనతా పార్టీ మండల అధ్య క్షుడు వీరాంజ నేయులు ఆధ్వర్యంలో శనివార ప్రధానమంత్రి క్ నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాలాభిషేకం చిత్ర పటాలకు పాలా భిషేకం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి సున్నంపల్లి రంగారెడ్డి, బి. అశ్వర్థప్ప, మేకల వెంకటరమణ, ఆకుతోటి పల్లి కిష్టప్ప, అంజినప్ప, సురేష్, చలపతి ,విడగొట్టు సోమశేఖర్, గాజుగుంటపల్లి గంగులప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి రైతన్నల పాలాభిషేకం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అన్నదాత సుఖీభవ పథకం, పీఎం కిసాన్ పథకాల ద్వారా రైతన్నల ఖాతాల్లోకి తొలి విడత రూ. 7వేలు సొమ్మును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం జమ చేయడంపై హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో టిడిపి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి టిడిపి నాయకులు కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. అన్నదాత సుఖీభవతో రైతన్నలకు భరోసా లభించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గడిపూటి నారాయణస్వామి, వడ్డే నాగేంద్ర, బిల్లే బాల ,ఉజ్జినప్ప ,కందుల ఓబుళపతి, అంకె ఆనంద్, వెంకటేష్ ,మంగళ ఆనంద్ , లక్ష్మీదేవమ్మ, సరళ ,మూడిండ్ల, ఆదెప్ప మనోహర్ ఎగ్గిడి మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం వర్తింపు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అర్హులైన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం సొమ్ము అందుతుందని భూసార పరీక్ష కేంద్రం రోజా పుష్పలత, అర్బన్ తహశీల్దార్ హరికుమార్ పేర్కొన్నారు. శనివారం అనంతపురం అర్బన్ పరిధిలోని ఏ నారాయణపురం గ్రామ పంచాయతీలో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతన్నలకు తొలి విడత సొమ్ము రూ.7వేలు జమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు మెగా చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడిఏ పుష్పలత, అర్బన్ తాసిల్దార్ హరికుమార్ మాట్లాడుతూ పంటల సాగుకు అవసరమైన పెట్టుబడుల కోసం రైతులు ఇబ్బందులు పడకూడదని, అప్పులు చేసుకోకూడదని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ అమలు చేస్తోందని, గ్రామంలో ప్రతి రైతుకు అందేలా వ్యవసాయ సిబ్బంది చూడాలని సూచించారు. గ్రామపంచాయతీలో 372 మంది రైతులకు రూ.25,97,000 లు పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనాథ్ రెడ్డి , ఏఈఓలు ఎం గంగులప్ప, బి మురళీకృష్ణ, మల్లికార్జున, భాగ్యశ్రీ మండలంలోని అన్ని గ్రామాల రైతు సేవ కేంద్రాల సిబ్బంది, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మాజీ ఆదినారాయణ, మాజీ సర్పంచ్ నాగరాజు, గంగారం, ఆదినారాయణ, ఆడెప్ప, కేశవరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివరంలో స్పౌజ్ పింఛన్లు పంపిణీ

అమరాపురం మేజర్ న్యూస్ ఆగస్టు 02: మండల పరిధిలోని కె శివరం పంచాయితీ పేలుబండ గ్రామం నందు కూటమి నాయకులు మాజీ సర్పంచ్ ఈరన్న, తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ ప్రభాకర్ మరియు జనసేన పంచాయతీ కన్వీనర్ శివకుమార్ ఆధ్వర్యంలో స్పౌజ్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పేదల బతుకుల్లో ఆనందాన్ని చూసేందుకే రాష్ట్ర ప్రభుత్వం హౌస్ పెన్షన్ల పథకానికి శ్రీకారం చుట్టిందని అలానే శనివారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అన్నదాత సుఖీభవ నిధులు ప్రతి రైతుకు 7వేల రూపాయల చొప్పున అందించడం పై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగమణి బూత్ కన్వీనర్ మల్లికార్జున ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.



## పేదరికాన్ని నిర్మూలించడమే స్వర్ణాంధ్ర పీ4 లక్ష్యం

**పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా పేదరికాన్ని సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం స్వర్ణాంధ్ర పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర తెలిపారు. మండల పరిధిలోని షెక్షానిపల్లి గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి శనివారం బంగారు కుటుంబాల ఎంపికకు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన పీ4 లక్ష్యాన్ని గ్రామసభకు వివరించారు. పేదలకు చేయూత అందించేందుకు ఉన్నత స్థాయి కుటుంబాలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామంలో కనీసం ఐదు నుంచి పది బంగారు కుటుంబాలను ఎంపిక చేసి మార్గదర్శుల ద్వారా వారికి అవసరమైన చేయూత అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ ఓబయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు అన్ని రకాల శ్రేయస్కరం

**డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ యు వెంకటరమణ**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : శిశువుకు తల్లిపాలే అన్ని విధాల శ్రేయస్కరమని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ యు. వెంకటరమణ తెలిపారు. పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని షెక్షానిపల్లి తండాలో డాక్టర్ లక్ష్మీ చందన ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ యు. వెంకటరమణ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకి అమృతం లాంటివని అన్నారు. తల్లిపాలు ప్రోత్సహించడం వ్యక్తిగతం కాదని, తల్లిపాలు యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం సామాజిక బాధ్యతని గుర్తు చేశారు. తల్లిపాలతో బిడ్డకు ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయని, మాతా శిశు మరణాలు అరికట్టవచ్చని తెలిపారు. ముఖ్యంగా తల్లికి మధుమేహం, అధిక రక్త పీడనం, రొమ్ము, అండాశయాల క్యాన్సర్ల నుంచి రక్షణ కల్పిస్తాయని సూచించారు. ప్రసవం ఒక గంటలోనే తల్లిపాలు పట్టాలని, మొదటగా స్రవించే పాలను ముర్రుపాలంటారని, ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉండడమే కాకుండా, బిడ్డకు మొదటి టీకా లాంటిదని వివరించారు. ముర్రు పాలలో కొలెస్ట్రామ్ అనే పదార్థం అధిక వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉండటమే కాకుండా బిడ్డ ఎటువంటి అతిసారా, శ్వాసకోశ జీర్ణకోశ తదితర వ్యాధులకు గురికారని తెలిపారు. తల్లిపాల వల్ల తల్లి బిడ్డ అనుబంధం బలపడుతుందని అవగాహన కల్పించారు. గ్రామంలో తల్లిపాల వారోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు ఎం ప్రసాదరావు, ఎం ఎల్ హెచ్ పి బి. వి చందన, ఆశా కార్యకర్త లక్ష్మీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు అండగా బెలుగుప్ప ఎస్ఐ శివ





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలోని మారం పల్లి కాలనీలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ గురుకులం పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు బెలుగుప్ప ఎస్ఐ శివ 15వేల రూపాయలు విలువ చేసే స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఎస్సై శివ ఆదేశాల మేరకు సబ్ డివిజనల్ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ మోహన్ పాఠశాల ప్రిన్సిపాల్ తో కలిసి స్టడీ మెటీరియల్ విద్యార్థులకు అందజేశారు. ఎస్సై శివ కూడా ప్రిన్సిపాల్ కి ఫోన్ చేసి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పదవ తరగతిలో మంచి మార్కులు సాధిస్తే స్కాలర్షిప్, ఉత్తమ అవార్డులను కూడా ఇస్తానని తెలియజేశారు. విద్యార్థులు బాగా చదువుకోవడం వల్ల ఉన్నత ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన ఎస్ఐ శివ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మోహన్ ప్రిన్సిపాల్ నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ కుల్లాయి స్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా


**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :**



తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గుంతకల్లు మునిసిపాలిటీలోని ఓల్డ్ శివాలయం అంగన్వాడీ కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జె పద్మావతి మాట్లాడుతూ ముర్రుపాలు వ్యాధి నిరోధక శక్తిని కల్గిస్తాయి, కావున బిడ్డకు పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా అని తెలియజేశారు. 6 నెలలు వచ్చేవరకు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టాలని, తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఈ సమావేశానికి ఏఎన్ఎం స్వరూపరాణి, మహిళా పోలీస్ తస్లీమ్ అంగన్వాడి కార్యకర్త థెరీసా, హెల్పర్ ఉమా మహేశ్వరి, గర్భవతులు, బాలింతలు, తల్లులు హాజరయ్యారు. అలాగే కురువగేరి అంగన్వాడి కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో ఏడబ్యూడబ్ల్యూఎస్ మంజుల పద్మ వెంకటలక్ష్మి హెల్పర్ ఆదిలక్ష్మి ఏఎన్ఎం అయిషా, ఆశ వర్కర్ గౌరీ పాల్గొన్నారు.

# హంద్రీనీవా నీటిని ప్రతి ఎకరానికి అందేలా చేస్తా

**- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలంలో రైతు చిహ్నమైన ఎద్దబండ్లతో ర్యాలీగా మార్కెట్ యార్డ్ నందు అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకాల ప్రారంభోత్సవంలో గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, జనసేన మణికంఠ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవ సంతోషంలో వినూత్నంగా ఎడ్లబండ్ల ఏర్పాటు చేసి నన్ను ర్యాలీగా స్వాగతించిన రైతులకు కృతజ్ఞతలు అని తెలిపారు. కేంద్రం వాటా రూ.2000లు రాష్ట్రం వాటా రూ.5000లు మొదటి విడతలో ఒక్కొక్కరికి ఏడు వేల రూపాయలు, శనివారం గుంతకల్లు నియోజకవర్గంలో 27,521మంది రైతులకు 19 కోట్ల 26,40,000 వారి ఖాతాలలో జమ అవుతున్నాయి. ఆంధ్ర రాష్ట్రంలో 44 లక్షల 86 వేల మందికి గాను 3176 కోట్ల 143 లక్షలు లబ్ది పొందుతున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న సూపర్ సిక్స్ పథకాలు లాంటివి దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేదు. గతంలో కంటే మన కుటుంబంలో 6500 అధికంగా మొత్తం 20 వేల రూపాయలు మూడు విడుదలలో ప్రభుత్వం రైతుల మేలు కోసం చేస్తుంది. గుంతకల్లు అంటే రైల్వే జంక్షన్ గుర్తుకొస్తుంది కానీ ఈ ఐదు సంవత్సరాలలో గుంతకల్ అంటే హంద్రీనీవా జంక్షన్ కాలువ కాల్వ గుర్తు వచ్చేలా ఎంతవరకు వీలైతే అంత వరకు రైతులకు నీరు అందజేస్తాను. పెద్దాయన నారా చంద్రబాబునాయుడుతో పోరాడి ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో కేసులు పెట్టిన నా నియోజకవర్గం కోసం నా రైతుల కోసం ప్రతి ఎకరాకి అందేలా కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను. సూపర్ సిక్స్ ఆరు పథకాలలో నేటితో నాలుగు పథకాలు అమలు. వచ్చే ఆగస్టు 15 నాటికి శ్రీ శక్తి పథకం ఉచిత బస్సు ప్రారంభించనున్నాము. కూటమి మరియు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు రైతుల మంచి కోరే రైతు పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు.

## పెట్టుబడి సాయం కింద రైతులకు. రూ.7కోట్ల40లక్షలు లబ్ధి

**మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య**



**విడపనకల్, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద 10,568 మంది రైతులకు మొదటి విడత పెట్టుబడి సాయం కింద రూ.7కోట్ల40లక్షలు విడుదల చేసినట్లు మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో శనివారం ఏవో హెచ్. పెన్నయ్య ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద అందిస్తున్న సాయం ప్రారంభ కార్యక్రమాన్ని రైతులు ప్రత్యక్షంగా వీక్షించేందుకు ప్రత్యేక ఏర్పాటు చేశారు. విడపనకల్లు సర్పంచ్ చంద్రశేఖర్, తెదేపా నాయకులు, గ్రామ రైతులతో కలిసి మండల వ్యవసాయ అధికారి గ్రామసభ నిర్వహించారు. మండలంలో 10,568మంది రైతు కుటుంబాలకు రూ.7కోట్ల40లక్షల లబ్ధి నేరుగా రైతుల ఖాతాల్లో జమ అయ్యే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా బీమా ప్రీమియం చెల్లించేందుకు ఆగస్టు 30వ తేదీ వరకు గడువు పెంచినట్లు చెప్పారు. గ్రామ సభలో ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ, వ్యవసాయ పథకాల పట్ల రైతులకు అవగాహన కల్పించారు. పెట్టుబడి సాయం విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించి, రైతులు వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు హనుమంతు, పార్టీ యూత్ ప్రెసిడెంట్ నాగరాజు, పాఠశాల కమిటీ చైర్మన్ బండి శీను, గ్రామ రైతులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## తమిళనాడు రోడ్డు ప్రమాదంలో మండల బీటెక్ విద్యార్థి మృతి





**కుందుర్పి, మేజర్ న్యూస్ :** తమిళనాడు రాష్ట్రంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో కుందుర్పి మండలం మాయదార్లపల్లికి చెందిన బీటెక్ విద్యార్థి బోయ రోహిత్(20) మృతి చెందాడు. మండల పరిధిలోని మాయదార్లపల్లి గ్రామానికి చెందిన బోయ వలసమూర్తి, రూపమ్మ దంపతుల ఒక్కగానొక్క కుమారుడు బోయ రోహిత్ ఏడవతరగతి వరకు మండల కేంద్రంలోని శ్రీ రాఘవస్వామి స్కూల్లో చదివి తరువాత అనంతపురంలో చదువు కొనసాగించాడు. ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలో కృష్ణంకోయిల నగరంలోని కలిశలింగం యూనివర్సిటీలో బీటెక్ (ఎలక్ట్రానిక్స్) తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. రోహిత్ గత సంవత్సరం నేషనల్ రేంజింగ్ టీంకు సెలెక్ట్ అయ్యాడు. శుక్రవారం కృష్ణంకోయిల్లోని తన రూమ్ నుండి జిమ్ముకు వెళ్లేందుకు బయలుదేరిన రోహిత్ ను తనతో పాటు చదువుకుంటున్నా ముదిగుబ్బ గ్రామాని చెందిన తోటి విద్యార్థి కార్తీక్ శ్రీవెల్లిపుత్తూరుకు తనను డ్రాప్ చేయాలని కోరటంతో మిత్రుడు కార్తీక్ ను డ్రాప్ చేయడానికి ద్విచక్ర వాహనంలో వెళుతూ కృష్ణం కోయిలలోని ప్రధాన రహదారిలో బిపిఎం కళాశాల ముందు ఎదురుగా వస్తున్న బస్సు ఢీ కొనటంతో కార్తిక్, రోహిత్ ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. గత సంవత్సరం జాతీయ రేంజిగ్ టీంకు రోహిత్ ఎంపిక కావటంతో కుందుర్పి మండలం పేరు ఉన్నత స్థాయికి తీసుకెళ్లాడని సంతోషం వ్యక్తం చేసిన రోహిత్ తల్లిదండ్రులకు కుమారుడి మరణవార్త కడుపుకోతను మిగిల్చింది. రోహిత్ మరణంతో అటు కృష్ణంకోయిల కలిశలింగం యూనివర్సిటీలోను, ఇటు మాయదారులపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## అర్హత కలిగిన ప్రతి రైతుకు. తొలి విడత పెట్టుబడి సాయం

**నియోజకవర్గంలో 47,680మంది రైతుల ఖాతాల్లో రూ.33.38కోట్లు జమ**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన తొలి విడత పెట్టుబడి సాయం అర్హత కలిగిన ప్రతి రైతు ఖాతాలో జమ అయ్యే విధంగా అన్ని చర్యలు చేపట్టినట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ సత్యనారాయణ తెలిపారు. శనివారం పట్టణంలోని రైతు సేవా కేంద్రంలో ఏ డి ఏ సత్యనారాయణ, కూటమి నేతలతో కలిసి రైతులకు పెట్టుబడి సాయం కింద మంజూరైన మెగా చెక్కును విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ నియోజకవర్గంలో 47,680మంది రైతులకు రూ.33.38కోట్లు తొలి విడత పెట్టుబడి సాయం కింద జమ చేసినట్లు తెలిపారు. ఖరీఫ్ క్రాఫ్ బుకింగ్ జాబితా ఆధారంగా సొంత భూమిలేని కౌలుదారుడుగా ధ్రువీకరణ అనంతరం అక్టోబర్ నెలలో రూ.10వేలు, తదుపరి రాగి పంట అనంతరం రూ.10వేలు కౌలు రైతులకు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ప్రారంభ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రతి రైతు సేవా కేంద్రంలో రైతులు వీక్షించే విధంగా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, నాయకులు మోపిడి గోవిందు, ప్యారం కేశవానంద, ఏళ్ల తిమ్మప్ప, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, మాజీ ఎంపీటీసీ సుంకన్న, వరప్రసాద్, మనీ చౌదరి, విశ్రాంత ఉపాధ్యాయులు తమన్న, బిజెపి నాయకులు మాదినేని లక్ష్మీనారాయణ, మాలపాటి హరి, ధనుంజయ ఆచారి, అగ్రికల్చర్ టెక్నికల్ అసిస్టెంట్ భరత్, ఏఈఓ వెంకటనారాయణ, రైతులు పాల్గొన్నారు.



# అహుడా లేఔట్లను తనిఖీ చేసిన ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



కూడేరు మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని అహుడా లేఔట్ ను , బ్రాహ్మణపల్లి గ్రామం వద్దనున్న అహుడా లేఔట్ ను శనివారం ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా అహుడా లేఔట్లలో మౌలిక సదుపాయాల కల్పన గురించి ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. మండల కేంద్రంలోని అహుడా లేఔట్ చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు పూర్తి చేయాలని, లేఔట్ వద్ద ఇది అహుడా లేఔట్ అన్న శాశ్వత హోర్డింగ్ ను ఏర్పాటు చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బ్రాహ్మణపల్లి అహుడా లేఔట్ లో మౌలిక సదుపాయాల ఏర్పాటు పూర్తి స్థాయిలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, తహసీల్దార్ మహబూబ్ భాష, అహుడ ఈఈ దుష్యంత్, డిఈ రేవంత్, రీసర్వే డిటీ ప్రసాద్, వీఆర్వో రమేష్ పాల్గొన్నారు.

## రైళ్లలో తనిఖీలు

### ఒడిస్సా నుండి బెంగుళూరుకు అక్రమంగా తీసికెళ్తున్న 219 గంజాయి చాక్లెట్లు పట్టివేత... ఒకరి అరెస్టు



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : రైళ్లలో తనిఖీలలో పాల్గొన్న అనంతపురం త్రీటౌన్ పోలీసులు, ఈగల్ సెల్, జీఆర్పీ , రైల్వే పోలీసులు జిల్లా ఎస్పీ .జగదీష్ ఆదేశాల మేరకు ఉదయం గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు అనంతపురం జిల్లాలో ప్రత్యేక గంజాయి చెకింగ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఈగల్ సెల్, అనంతపురం 3 టౌన్ పోలీస్, రైల్వే పోలీస్ బృందాలు సంయుక్తంగా పాల్గొన్నాయి. ఈ తనిఖీలు అనంతపురం నుండి ధర్మవరం వెళ్ళే 18463 నెంబర్ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలు (ఆరంభ సమయం ఉదయం 6:20 గంటలకి) లో చేపట్టారు. తనిఖీల సందర్భంగా ఒడిషాకు చెందిన సాల్మన్ అనే ప్రయాణికుడి వద్ద గంజాయి పదార్థం కలిగిన 219 చాక్లెట్లు పట్టుకున్నారు.పట్టుబడిన వ్యక్తి , గంజాయి పదార్థం కలిగిన చాక్లెట్లు రైల్వే పోలీసులకు అప్పగించబడినవి. ప్రస్తుతం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మరింత దర్యాప్తు జరుపుతున్నారు.

## ఆలూరు దంపతుల దాతృత్వం...

### విరాట్ పుట్టినరోజు సందర్భంగా అనాథాశ్రమానికి లక్ష విరాళం



నార్పల,/బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :మేజర్ న్యూస్ : వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబ శివారెడ్డి దంపతుల కుమారుడు ఆలూరు విరాట్ పుట్టిన రోజు సందర్భంగా నార్పల మండలం కురగానపల్లి గ్రామంలో ఉన్న చెన్నకేశవ వృద్ధాశ్రమానికి శింగనమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుమారుడు విరాట్ పదకొండు సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ ఏడాదిలోకి అడుగుపెడుతున్నాడని తెలిపారు.గత ఏడాదిలాగా ఈ ఏడాది తమ కుమారుడి పుట్టినరోజున చెన్నకేశవ వృద్ధాశ్రమానికి విరాళాన్ని అందించడం జరిగిందని తెలిపారు. ఆశ్రమంలో నివసించే వృద్ధులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని ఆశ్రమ నిర్వాహకులను వారు కోరారు.మీ అం దరి ఆశీస్సులు, దీవెనలు మా కుమారునిపై ఉండాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు.

## మీ సమస్య- మా బాధ్యత కార్యక్రమానికి విశేష స్పందన

### - కక్కలపల్లి కాలనీలో ప్రజల నుంచి అర్జీల స్వీకరణ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయతీలోని సచివాలయం 3 పరిధిలో మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం టిడిపి నాయకులు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, టిడిపి నాయకులు, కక్కలపల్లి కాలనీ పంచాయతీ కార్యదర్శి యూ. హిదయతుల్లా తదితరులు ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు. అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా.... ప్రజల వద్దకే వచ్చి వారి సమస్యలను తెలుసుకుని... నమోదు చేసుకొని .. పరిష్కరించడం కోసమే ప్రభుత్వం మీ సమస్య మా బాధ్యత కార్యక్రమాన్ని చేపడుతుందని తెలిపారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, పింఛన్లు, ఇళ్లస్థలాలు అర్హులందరికీ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి 800 అర్జీలు వివిధ సమస్యలపై వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



### ఒక రైతు బిడ్డగా సీఎం చంద్రబాబు

# రైతాంగాన్ని ఆదుకుంటున్నారు

### - రాప్తాడుకు నీరు ఇచ్చి సస్యశ్యామలం చేసిన దేవుడు చంద్రబాబు
### - అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు మేజర్ న్యూస్: ఒక రైతు బిడ్డగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకుంటున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శనివారం రాప్తాడు నియోజకవర్గం, కనగానపల్లి మండలకేంద్రంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ 2025-2026 కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, ధర్మవరం ఆర్డీఓ మహేష్, ఇతర రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని 6మండలాలకు చెందిన 52వేల రైతుకుటుంబాలకు రూ. 37కోట్లు మెగా చెక్కును ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తున్నారన్నారు. ఇందులో అత్యంత కీలకమైన అన్నదాత సుఖీభవ మొదటి విడత కింద రైతులకు 7వేల రూపాయలు అందించారన్నారు. రెండవ విడత రూ. 7వేలు, 3వ విడత 6వేలు రైతులకు అందుతుందన్నారు. ఇంకా కొంత మందికి ఈ పథకం రాకపోతే.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. కొన్ని సాంకేతిక కారణాలతో జరిగి ఉంటుందని దీనిని కూడా త్వరలో పరిష్కరిస్తామన్నారు. 2014కు ముందు రాప్తాడు నియోజకవర్గం ఒక ఎడారిని తలపించే విధంగా ఉండేదన్నారు. ఇక్కడ నీరు లేక పంటలు పండక ఇతర రాష్ట్రాలకు వలసలు పోయేవారన్నారు. కానీ హంద్రీనీవా నీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన దేవుడు చంద్రబాబు అన్నారు. కానీ హంద్రీనీవా ప్రాజెక్టు వలన రామగిరి ప్రాంతానికి పెద్దగా ఉపయోగం లేదని.. అందుకే పేరూరు జలాశయానికి నీరందించేందుకు గత టీడీపీ ప్రభుత్వంలో 803కోట్ల అంచనాలతో, 565కోట్లకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, మాపై నమ్మకంతో 2016లో రైతులు భూములు ఇచ్చారన్నారు. కానీ నేటికీ చాలా మంది రైతులకు పరిహారం ఇవ్వలేదన్నారు. ఎన్నికల ముందు నేటి ధరల ప్రకారం పరిహారం ఇస్తామని చెప్పామని.. అది కూడా



త్వరగా అమలయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈసారి మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకతీతంగా డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందజేస్తున్నట్టు చెప్పారు. డ్రిప్ సబ్సిడీతో ఒకసారి మం జూరైతే 7సంవత్సరాల వరకు మళ్లీ తీసుకునే అవకాశం ఉండదని.. ఆ పరిమితి 3లేక 4సంవత్సరాలకు తగ్గించాలని కోరారు. ఎన్ఆర్ఈజీఎస్ ప్లాంటేషన్ అదనంగా ఇంకో 2వేల ఎకరాలకు అనుమతి ఇవ్వాలన్నారు. గోకులం షెడ్లు మరో 2వందలు మంజూరు చేయాలని, రీసర్వేలో జాయింట్ ఎల్.పి.ఎం సమస్యలతో పథకాలు వర్తించక చాలామంది ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.

**చంద్రబాబు చిత్రపటానికి నవ ధాన్యాలతో అభిషేకం..**

**గోరు చిక్కుడు పరిశ్రమ స్థలం పరిశీలన**

రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్న నేపథ్యంలో కనగానపల్లిలో ఒక రైతు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞత తెలియజేస్తూ ఒక వినూత్న కార్యక్రమం చేపట్టారు. తన అరటి తోటలో చంద్రబాబు చిత్రపటానికి నవధాన్యాలతో అభిషేకం చేసి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి దాదులూరు సమీపంలో గత టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన గోరు చిక్కుడు పరిశ్రమ భవనాల్ని పరిశీలించారు. మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో 5కోట్ల నిధులతో గత టీడీపీ ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టగా.. ఇంకా అవి అసంపూర్తిగా ఉన్నాయని ఎమ్మెల్యే సునీత కలెక్టర్ కు వివరించారు. దీనిని వ్యవసాయ, మార్కెటింగ్ లేక ఇతర అవసరాలకు ఉపయోగపడే విధంగా చూడాలని ఆమె కలెక్టర్ ను కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

## బద్రీనాథ్ రాకతో బిజెపి మరింత బలం

పరిగి మేజర్ న్యూస్: రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ గారి జిల్లా పర్యటనలో పరిగి మండలం నుండి వాల్మీకి బద్రీనాథ్ భారతీయ జనతా పార్టీలోకి రావడం ఎంతో శుభసూచకమని ఇతని రాకతో బిజెపి మరింత మండలంలో బలపడే అవకాశం ఉందని పరిగి వేణుగోపాలరావు వెల్లడించారు. శనివారం ఆయన కార్యాలయంలో బద్రీనాథ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బద్రీనాథ్ను పార్టీ నుండి అన్నివేళలా అండదండగా ఉండటమే కాకుండా పార్టీ అధిష్ఠానం సైతం బద్రీనాథ్ను పూర్తి సముచిత స్థానం కల్పించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.



ఈ సందర్భంగా గతంలో బిజెపి మండల అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవంతో పాటు బిజెపి పార్టీ బలపరచాలని మంచి సంకల్పంతో బద్రినాథ్ పార్టీలోకి రావడం తమకెంతో కలిసి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ ఎన్ ఎల్ మూర్తి, 108 మూర్తి, శ్రీనివాసులు, గురుప్రసాద్ ,నాయకులు పాల్గొన్నారు.

### మోసగాడు!!

# మేడా ఫణి.. ఇవేం పాడు పనులు!?

మొదటి పేజీ తరువాయి

**వడియాల వ్యాపారైనా... మామ కొడుకును వదల్లేదు..**

ఇప్పుడు ఇస్తా అప్పుడు ఇస్తా వడ్డీ వేసి ఇస్తా కాస్త అవసరం ఉంది నా ఆస్తులు నీకు తెలుసు కదా అంటూ సొంత మామ కొడుకు కిరణ్ ను సైతం మోసం చేశాడట మన మేడా ఫణి అది కూడా లక్ష కాదు రెండు లక్షలు కాదు ఏకంగా ఏడు లక్షలు అరువు తీసుకొని ప్రాంసరీ నోటు 2016లోనే రాసిచ్చి ఇప్పుడు ఏడు లక్షలు గాను అసలు లేదు వడ్డీ లేదు అన్నట్లుగా ఏడుపంగనామాలను పాపం పాతూరు లో వడియాల వ్యాపారం చేసుకునే సొంత బంధువైన కిరణ్ ను నిండా ముంచేస్తున్నాడట మన ఈ కథనంలోని మోసగాడు. అపార్ట్మెంట్లో ఇంటి పైన ఉన్న వ్యక్తికే మోసం తాను నివసించే అపార్ట్మెంట్ పైన ఉన్న వ్యక్తికే ఇతను మోసం చేశాడు. మురళి అనే వ్యక్తి నుండి అక్షరాల రూపాయలు,20 లక్షలు తీసుకొని రోజుకో మాట చెబుతూ ప్రాంసరీ నోటు కాలం చెల్లే వరకు సాగబీకి ఎగ్గొట్టే ప్రయత్నం చేయగా బాధితుడైన మురళి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం సైతం మోసకారి మేడా ఫణి కి నాలుగు చీవాట్లు పెట్టడమే కాకుండా ఇలాంటి మోసాలకు పాల్పడవద్దు అంటూ గట్టిగానే బుద్ధి చెప్పి బాధితుడికి అండగా భరోసా ఇచ్చిందని తెలిసింది. చెందోలు రమేష్





కు రూ, 2 కోట్లు పైగా మోసం అనంతపురం నగరంలోని ప్రముఖ వ్యక్తి అయిన చందోలు రమేష్ కు మోసకారి మేడా ఫణి ఏకంగా రెండు కోట్లు పంగనామం పెట్టే ప్రయత్నం చేయగా ఆయన సైతం కోర్టును ఆశ్రయించారని తెలిసింది. ఇలా ఒకరు కాదు ఇద్దరు కాదు అనంతనగరంలోని పాతూరు గాంధీ బజార్లో మేడా ఫణి ఆర్థిక దోపిడికి గురైన బాధితులు లెక్కలేనంత మంది ఉన్నారని తెలిసింది. అంతెందుకు మన మేడా ఫణి ఎంతటి మహాలోభి అంటే సొంత చెల్లికి కూడా ఆస్తి పంపకాల్లో చుక్కలు చూపించాడనీ తెలిసింది. ఇలా ఇతనికి సంబంధించిన బాధితులు ఒక్కొక్కరు ఇతని చేత బాధించబడిన వారు వెలుగులోకి వస్తున్నారు. వారందరికీ కూడా మేజర్ న్యూస్ మరోసారి తెలియజేస్తున్నాము మా అక్షరాలే మీ బలంగా అండగా ఉంటామని తెలియజేస్తున్నాము.

## జిల్లా పోలీసు కార్యాలయంలో స్వర్గీయ బళ్ళారి రాఘవ జయంతి వేడుకలు

### ఏఆర్ అదనపు ఎస్పి



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వర్గీయ శ్రీ బళ్ళారి రాఘవ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏ.ఆర్ అదనపు ఎస్పీ మాట్లాడారు. తెలుగు నాటక రంగానికి కొత్త ఒరవడిని తీసుకువచ్చిన ప్రఖ్యాత సాహితీవేత్త, నాటక కళాకారుడు, కవి శ్రీ బాళ్లారి రాఘవ గారు. తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి. 1878లో కృష్ణా జిల్లా గుడివాడలో జన్మించిన రాఘవ గారు, చిన్ననాటి నుంచే నాటకాల పట్ల ఆసక్తి చూపారు. ఆయన రచించిన ప్రముఖ నాటకాలు “రఘునందన”, “హరిశ్చంద్ర”, “ద్రౌపది” వంటి క్లాసిక్ నాటకాలు నాట్యరంగంలో చరిత్రాత్మక స్థానం సంపాదించుకు న్నాయి. బళ్లారి రాఘవ గారి సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం పలు పురస్కారాలు ప్రదానం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీతో పాటు ఆర్ ఐ లు పవన్ కుమార్, బాబు, ఆర్ ఎస్ ఐ లు మగ్బుల్, రమేష్ నాయక్ , పాల్గొన్నారు.

## మురడి అంజన్నకు పోటెత్తిన భక్త పరవశం

### శ్రావణ మాస రెండో శనివారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మురడి అంజన్నకు పోటెత్తిన భక్త పరవశం. మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ మాస రెండో శనివారం సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కిక్కరిసింది.. స్వామి వారుకు ఉదయం నుంచి సుప్రభాత సేవతో మొదలుకొని కుంకుమార్చన, ఆకు పూజ, మహా పుష్పాలంకరణ , మహా నివేదన, వెండి కవచ అలంకరణ, ప్రత్యేక విశేషమైన పూజలు నిర్వహించినట్లు ఆలయ ఈవో కే. నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు.. అనంతరం క్యూ లైన్ లో ఉదయం నుంచి బారులు తీరారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకుడు, క్లస్టర్ ఇంచార్జ్ ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్ పాల్గొన్నారు..

## ఎన్టీఆర్ భరోసా నూతన పెన్షన్లు పంపిణీ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలో 31వ వార్డు నందు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు శుక్రవారం పంపిణీ చేశారు. అలాగే నూతనంగా మంజూరైన ముగ్గురు లబ్ధిదారులకు పెన్షన్ లు అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి వార్డు ఇంచార్జ్ సుమో శీన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల మేరకు అందజేస్తున్న సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నెట్టప్ప నాయకులు నూరుల్లా, రవికుమార్, ప్రవీణ్, చిరంజీవి రాజు, వాసు, సచివాలయ సిబ్బంది పవన్, గిరిజ, రాజు నాయక్, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం బెంగళూరు హైవే లోని శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమంలో శ్రావణ మాసం రెండవ శనివారము శ్రీ దేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుగంధ ద్రవ్యాలతో గంగాభిషేకం, పంచామృత అభిషేకం, తులసి దళములతో అర్చన, లడ్డుపడి,మహా మంగళహారతి అనంతరం ప్రసాద వితరణ గావించారు. శ్రావణ మాసం సందర్భంగా ఆలయంలో ని నాగల కట్ట దగ్గర భక్తులు విరివిగా పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని చామలగొంది గ్రామ అంగన్వాడి కేంద్రం నందు శనివారం తల్లిపాల వారోత్స వాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి తల్లి పిల్లలకు తల్లి పాలనే అందించాలని, పౌష్టికాహారం అందిం చాలని ఈ సంద ర్భంగా అంగన్వాడి కేంద్రంలోని పిల్లల తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు ప్రశాంతి, అంగన్వాడీ టీచర్ సరస్వతి, ఆశ వర్కర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఆర్టిఐపై జిల్లాస్థాయి పోటీలు..

### – విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేత..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పరిపాలన వ్యవస్థను సమర్థవంతంగా నడపడంలో సమాచారం హక్కు చట్టం ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుందని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సహదేవుడు తెలిపారు. సమాచార హక్కు చట్టాన్ని స్థాపించి 20 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా శనివారం కళాశాలలో జిల్లా స్థాయి పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఒక చిన్న సమస్యను కూడా సమాచార హక్కు చట్టం ద్వారా పరిష్కారం చేసుకోవచ్చుని, ఇది సామాన్యులకు ఒక ఆయుధం లాంటిదని పేర్కొన్నారు. అందుకే కళాశాల విద్యాశాఖ విద్యార్థులకు సమాచార హక్కు చట్టం పట్ల అవగాహన కల్పించడానికి కళాశాల నుంచి రాష్ట్రస్థాయి వరకు వ్యాసరచన, వక్తృత్వ , క్విజ్, డిబేట్ అంశాల్లో పోటీలు నిర్వహిస్తోందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నూతన ఆలోచనలు రేకెత్తిస్తాయని చెప్పారు. సమాచార హక్కు చట్టం యువతకు ఒక పదునైన ఆయుధమని కళాశాల ఆర్టీఐ ప్రజా సమాచార అధికారి కరణం సుధాకర్ తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థల్లో పాలకుల బాధ్యతను సమాచార హక్కు చట్టం పెంపొందిస్తుందన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎన్ఆర్సి కోఆర్డినేటర్ అహ్మద్, జి.ఎల్.ఎన్.ప్రసాద్, శ్రీదేవి, వెంకటనారాయణ, నాగార్జున, ఇతర అధ్యాపకులు శ్రీధర్, రంగనాయకులు పాల్గొన్నారు.



### విజేతల వివరాలు

వ్యాసరచన పోటీల్లో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల విద్యార్థిని ఎం. మైత్రి మొదటి బహుమతి, హిందూపురం ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థిని వి. నందిని రెండవ బహుమతి పొందారు. వక్తృత్వ పోటీల్లో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల విద్యార్థిని సి. దీపశ్రీ మొదటి బహుమతి, హిందూపురం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎ.మదిహా రెండవ బహుమతి పొందారు. డిబేట్ లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్. గౌతమి, ఎ. మదిహా మొదటి బహుమతి, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు సి.దీప శ్రీ, భరత్ సాయి వర్ధన్ రెండవ బహుమతి పొందారు. క్విజ్ లో హిందూపురం మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు నిహారిక, తనుషా, సాయి శ్రీనిధి ప్రతిమ బహుమతి, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు తరుణ్ చౌదరి,సీ అజయ్ కుమార్ , దీపశ్రీ రెండవ బహుమతి పొందారు.

## కాంగ్రెస్ నాయకులపై దాడి హేయమైన చర్య

### – డిసిసి అధ్యక్షులు ఎం.హెచ్ ఇనాయతుల్లా

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో కూటమి నాయకులు గూండాగిరి చేయడం హేయమైన చర్య యని డిసిసి అధ్యక్షులు ఎం.హెచ్ ఇనాయతుల్లా పేర్కోన్నారు. శనివారం ఆయనతో పాటు యంఇ కిఫాయతుల్లా తో కలసి ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల వ్యవస్థలో స్వేచ్ఛగా ఎన్నికలు జరగాలని భారత రాజ్యాంగంలో పొందపరిచి చట్టాలను మరిచి కూటమి నాయకులు ఎంపీటీసీ ఎన్నికలకు నామినేషన్ వేయడానికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులపై దాడి చేయడం చాలా దారుణం అని అన్నారు. ఇది అప్రజాస్వామిక చర్యగా అభివర్ణించడం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భాస్కర్ పై పలమనేరు నియోజకవర్గం బి వి ఎం శివశంకర్, కుప్పం నియోజకవర్గం గోపి పై జరిగినటువంటి హింసాత్మక దాడిని ఖండిస్తూ శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆవేదన వ్యక్తం చేసిందన్నారు. ఎంపిటిసి ఎన్నికలకు నామినేషన్ వేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళుతుండగా



అడ్డగించిన టిడిపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్లను ధ్వంసం చేసి కాంగ్రెస్ పార్టీ నాయకుల నామినేషన్ పత్రాలను వేయనీయకుండా అడ్డగించి వారిని హింసాపూర్వకంగా దాడి చేసి రక్తపు గాయాలు చేసి బెదిరించి అడ్డగించారన్నారు. ఈ దౌర్జన్యం పై కూటమి ప్రభుత్వం ఆగడాలను ఆపమని శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ తెలియజేస్తూ కాంగ్రెస్ నాయకుల మీద జరిగినటువంటి కూటమి పార్టీ నాయకుల నీచపు దాడిని ఖండిస్తూన్నామని హెచ్చరించారు. హింసకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, వారిపై కేసులు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ తరఫున నిరసనలు చేపడతామన్నారు.

## చంద్రమౌళీశ్వరుని అలంకరణలో స్వామివారు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్:స్థానిక శ్రీ గణేశా హరిహర దేవాలయంలో శ్రావణ శనివారాన్ని పురస్కరించుకొని స్వామివారు చంద్ర మౌళీశ్వర అలంకరణ లో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అత్యంత విశిష్టమైన పవిత్ర మాసం శ్రావ ణమాస శనివారం నాడు శ్రీ గణేశ హరిహర దేవాలయం లో శ్రీ గణపతి, లక్ష్మీదేవి, వెంకటేశ్వర స్వామి, ఆంజనేయ స్వామి, శివ స్వా ములకు పూజారులు ప్రత్యేక పూలు అలంకరణలతో ముస్తాబు చేయడం జరిగింది. తెల్లవారు జాము నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని అభిషేకాలు, పూజలు నిర్వహించారు, భక్తులకు తీర్థప్రసా దాలు అందించినట్లు పూజారి రఘునాథ శాస్త్రి తెలిపారు.



## ఘనంగా లక్ష్మీనరసింహస్వామి గరుడసేవ



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామంలో వెలిసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామికి శనివారం గురడవాహన సేవను ఘనంగా నిర్వహించారు. ఆలయకమిటీ గౌరవాధ్యక్షులు రామమూర్తి స్వామి ఆధ్వర్యంలో శ్రీ స్వామి వారికి ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, నైవేద్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో అధిష్టించి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు బీవన్ తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, కోశాధికారి సత్యనారాయణ, నరసింహులు, కార్యదర్శి గురు, అకౌంటెంట్ వెంకటేశులు, సభ్యులు కమలాక్షుడు, గురునాథ్ రెడ్డి, రామిరెడ్డి, వెంకటరెడ్డి, ఆనంద్ రెడ్డి, చౌడప్ప, వెంకటేశులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ : ఏఎస్పి



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిగా ఉంచమని గ్రామంలో అనుమానితుల కదిలికపై దృష్టి పెట్టినట్లు ఎఎస్పి రోహిత్ చౌదరి పేర్కొన్నారు పెద్దవడుగూరు పోలీస్ స్టేషన్ శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల ప్రశాంతంగా ఉండాలంటే అనుమానితులు వ్యక్తులు కదలికలను పసిగెట్టాల చర్యలు తీసుకున్నట్లు చెప్పారు ప్రతి గ్రామం ప్రశాంతంగా ఉండాలన్నదే మా దేయమని అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తీసుకున్నట్లు చెప్పారు అనంతరం ఆయన స్టేషన్లో ఉన్న పలు పెండింగ్ కేసులో తనిఖీ చేశారు ఆయన వెంట సిఐ రామసుబ్బయ్య ఎస్సై ఆంజనేయులు శిక్షణ ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం.. రైతుల కళ్ళల్లో ఆనందం

**పాలాభిషేకం చేసిన రైతులు...**



రామగిరి మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకెళ్లేలా చేస్తోంది అని టిడిపి యువ నాయకుడు ఎల్ శ్రీధర్ నాయుడు తెలిపారు. శనివారం రైతులందరికీ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా రైతులకు పెట్టుబడి సాయం గా ఒక్కో రైతు కుటుంబానికి 7వేల రూపాయలు చొప్పున లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామగిరి మండలం నసనకోట పంచాయతీకి సంబంధించిన 1550 మంది రైతులకు జమ చేయడం జరిగింది అని వారు తెలిపారు ఈ సంతోష సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిటాల సునీతమ్మ చిత్రపటాలకు పాలాభిషేకానికి నిర్వహించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ శ్రీనివాసులు ,ఉప సర్పంచ్ గంగంపల్లి గంగాధర్ నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు లింగన్న, అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రకాష్, స్థానిక పంచాయతీ టిడిపి నాయకులు కాంత స్వామి, షణ్ముఖ, ప్రసాద్ ,ధర్మవరపు ముత్యాలు, సుధాకర్ ,కట్టుబడి రామంజి, శంకర్, ఎల్ ముత్యాలప్ప, ప్రభాకర్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# ప్రజలందరికీ న్యాయం చేకూర్చడమే జాగృతి కమిటీ లక్ష్యం

**- సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణ, గ్రామీణ, అట్టడుగున ఉన్న ప్రజలందరికీ న్యాయం కూర్చడమే జాగృతి కమిటీ యొక్క లక్ష్యము అని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు చాంబర్లో జాగృతి కమిటీ సభ్యులతో జడ్జి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాగృతి కమిటీ నిర్వహించాల్సిన విధి,విధానాలు, ప్రజల వద్దకు న్యాయం జరిగే పలు సూచనలను వారి వివరించారు. అనంతరం జడ్జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎక్కడైనా సరే అన్యాయం జరిగిన చోట ఆ సమస్యను పరిష్కరించేంత వరకు జాగృతి కమిటీ కృషి చేయాలని తెలిపారు. ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా సమన్వయంతో కమిటీ ముందుండాలని తెలిపారు. న్యాయవ్యవస్థ, చట్టాలపై పూర్తి దశలో ప్రజలకు అవగాహన అందించాల్సిన బాధ్యత కూడా కమిటీకి ఉందని తెలిపారు. ఈ జాగృతి కమిటీ ద్వారా ఉచితంగా న్యాయాన్ని అందజేయాల్సిన అవసరం ఉంది అని వారు మరోసారి గుర్తు చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం వల్లనే గ్రామ ప్రజలు ఎన్నో విధాలుగా మోసానికి గురవుతున్నారని తెలిపారు. ఎవరికి ఏదైనా సమస్య వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 15100ను జాతీయస్థాయిలో తమకు కావలసిన న్యాయమును, సలహా, సూచనల మేరకు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమములో న్యాయవాదులు బాలసుందరి, బిల్లే రవీంద్ర, ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ, తహసిల్దార్ సురేష్ బాబు, అసిస్టెంట్ పోస్ట్మాస్టర్ మణికంఠ, వన్ టౌన్ ఎస్ఐ కేతన్న, పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండలంలో అర్హులైన వారికీ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన స్పౌజ్ సామజిక పింఛన్లు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయ కులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛన్లు తీసుకోవడానికి వచ్చిన వృద్దులకు వికలాంగులకు వితంతువులకు టిడిపి యువనేత నిమ్మల శ్రీధర్ సొంతం ఖర్చులతో అన్నదానం చేశారు. ఈ కార్యక్ర౯మంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరీ, సర్పంచ్ సరోజ నాగేనా యక్, మాజీ కన్వినర్ సోము, మాజీ సర్పంచులు నరేష్, నిడిమా మీదప్ప, ఉత్తమ్ రెడ్డి, ఉమర్ ఖాన్, వేణు, జయరాం, పాలస ముద్రం సింగిల్ విండో అధ్యక్షులు బెల్లల్లా చెరువు చంద్ర, ఎస్టీ ఎస్సి విజిలెన్స్ కమిటీ సభ్యులు ఉమ, శంకర్, బొబ్బిలి రామ్మోహన్, సోము శేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు - సిడిపిఓ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని దర్శనమల సెక్టార్ పరిధిలో అంగన్వాడి కేంద్రాల యందు కలెక్టర్ ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం జరిగిందని సిడిపిఓ లక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష అని, ఆ తల్లిపాలు బిడ్డకు పూర్తి ఆరోగ్యాన్ని ఇస్తుందని తెలిపారు. అంతేకాకుండా తల్లిపాలు రోగ నిరోధక శక్తిని, సంపూర్ణ పోషణ ను, ఇస్తుందని తెలిపారు. బిడ్డకు నిమోనియా, అతిసారం, ఉపకాయం, మధుమేహం వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని తెలిపారు. తల్లికి కూడా గర్భసంచి, అండాశయం, రొమ్ము క్యాన్సర్లు గల ప్రమాదం ఉండదని తెలిపారు. అదేవిధంగా పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తాగించాలని, ఇది బిడ్డకు మొదటి టీకా అవడంతో పాటు శారీరకంగా, మానసికంగా, బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. బిడ్డకు ఆరు నెలలు తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## అరకొర ఏర్పాట్లపై ఎంపిడిఓను
# నిలదీసిన టిడిపి నాయకులు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన స్పౌజ్ పింఛన్లు పంపిణికీ సంబదించిన ఏర్పాట్లు చేయడంలో స్థానిక ఎంపిడిఓ నరేంద్ర కుమార్ నిర్లక్ష్యం వైఖరి ప్రదర్శిస్తున్నారు అంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎంపిడిఓను నీలదీశారు. మండలానికి కొత్తగా మంజూరైనా స్పౌజ్ కింద 203 పింఛన్లు మండల వ్యాప్తంగా వున్న లబ్ధిదారులకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద సమావేశం వేదిక ఏర్పాటు చేసి ప్రజాప్రతినిధులు కూటమి నాయకుల సమక్షంలో కొత్తగా మంజూరు చేసిన స్పౌజ్ పింఛన్లు పంపిణి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు మేరకు శనివారం నాడు కొత్త పింఛన్లు పంపిణి చేస్తామని టిడిపి నాయకులు లబ్ధిదారులకు సమాచారం అందించారు. దీంతో పింఛన్లు కోసం పెద్దఎత్తున లబ్ధిదారులు టీడీపీ, బిజెపి, జనసేన నాయకులు తరలి వచ్చారు. అయితే స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద సమావేశం వేదిక చిన్నది ఏర్పాటు చేయడంతో పాటు వేదికపైన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి సవితమ్మల సంబదించిన బ్యానర్ లేకపోవడంతో టిడిపి నాయకులు ఎంపీడీఓ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన్ను నీలదీశారు. అంతే గాక సమావేశానికి వందల సంఖ్యలో లబ్దిదారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు వస్తారని తెలిసిన తక్కువ కుర్చీలు ఏర్పాటు చేశారు ఏమని ప్రశ్నించారు. లబ్ధిదారులకు కనీస త్రాగునిటీ సౌకర్యం కల్పించకపోవడం మీ నిర్లక్ష్యం ఇది సరైనది కాదన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కలగజేసుకొని పింఛన్లు పంపిణికీ సంబంధించిన ఏర్పాట్లు స్థానిక గ్రామ కార్యదర్శికీ అప్పగించినట్లు ఎంపిడిఓ పొంతనలేని సమాధానం చెప్పారు. ఇలాంటివి భవిష్యత్‌లో పునరావుతాం అయితే సహించేది లేదని కూటమి నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, సర్పంచ్ సరోజ నాగేనాయక్, మాజీ సర్పంచులు నరేష్, నిడిమామిడప్ప, మాజీ ఎంపిపి విద్య ధరణి, మాజీ కన్వినర్ సోము, ఉమర్ ఖాన్, వేణు, జయరాం, బొబ్బిలి రామ్మోహన్, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లల్లా చెరువు చంద్ర, గోపాల్ రెడ్డి, ఎరుకల సంఘం రాష్ట్ర నాయకులు ఉమ శంకర్, మనోహర్ పాల్గొన్నారు.



## ఏలుకుంట్లలో నూతన స్పౌజ్ పింఛన్ల పంపిణీ



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పేరుతో అందజేస్తున్న పెన్షన్ వృద్ధులకు, వితంతువులకు, వికలాం గులకు, చేనేతలకు, కల్లుగీత కార్మికులకు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు, ఆపన్న హస్తం లాంటిదని ఏలుకుంట్ల గ్రామపంచాయతీ టిడిపి నేతలు పేర్కొన్నారు. శనివారం నూతన స్పౌజ్ పింఛన్ల ను లబ్ధిదారులకు సచివాలయాలలో పంపిణీ చేసారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతోందని అన్నారు. ఇప్పటికే పెన్షన్ల పెంపు, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, పథకాలు అమలు చేయడం జరిగిందని త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని అన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందనీ అలాగే మంత్రి సత్య కుమార్ యాదవ్,టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరువీధుల శంకర్, మోపూరి రామ్మోహన్, గుత్తా సూర్యనారాయణ, టీ .రామకృష్ణ, అదేప్ప, వనం చిన్న పుల్లప్ప పెద్దపుల్లప్ప, చాంద్ బాషా, మస్తానప్ప ,ఎర్రి స్వామి, మల్లికార్జున, పంచాయతీ సెక్రెటరీ రంజిత్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## పోలీస్ ఉద్యోగానికి ఎంపికైన రజక బిడ్డ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణం కేశవ నగర్ కు చెందిన కాంతమ్మ, చంద్రశేఖర్ దంపతుల యొక్క కుమారుడు భరత్ పోలీస్ శాఖ విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాలలో అర్హత సాధించాడు. భరత్ తల్లిదండ్రులు తన కులవృత్తిని నమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటూ భరత్ ని ఉన్నత ప్రయోజకుడుగా చేయాలని ఎంతో ఆశపడ్డారు. వారి ఆశలు నెరవేరుస్తూ కష్టపడి పోలీస్ ఉద్యోగం సంపాదించినందుకు ఆ కుటుంబం ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. చిన్నతనం నుంచి కష్టపడే తత్వం ఉన్న భరత్ పోలీస్ ఉద్యోగ సంపాదించి తన తోటి స్నేహితులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా భరత్ ని కుటుంబ సభ్యులతో పాటు కొండమీదరాయుడు, బండారు సత్యనారాయణ, శివశంకర్, పామిశెట్టి రమేష్ తదితరులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో
## పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

**- కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున.**





**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ఎల్పీ సర్కిల్లోని పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ పతాక సృష్టికర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నాటి గాంధీ స్వాతంత్ర ఉద్యమంలో దేశం కోసం ఎందరో మహనీయుల పతాకాల రూపకల్పనలో ఒక పింగళి వెంకయ్య రూపు దిద్దిన జాతీయ పతాకానికి మహాత్మా గాంధీ మనసు మెచ్చి నాటి నుంచి నేటి వరకు పింగళి వెంకయ్య రూపు దిద్దిన పథకాన్ని భారతదేశమంతా ఎగరవేయడం పింగళి వెంకయ్య ఘనతేనని, అంతటి మహనీయుని పుట్టినరోజు ఆగస్టు 2 వ కావడం, ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం రావడం ఆయన రూపొందించిన పథకాన్ని ఎగరవేయడం నిజంగా ఆయన గొప్పతనమేనని, అంతటి మహనీయుని యొక్క చిత్రపటానికి విద్యార్థినిల మధ్య జరుపుకోవడం నిజంగా అదృష్టమని విద్యార్థులకు జాతీయ పతాక విశిష్టతను ప్రిన్సిపాల్ వివరించాడు. అనంతరం 40అడుగుల త్రివర్ణ పతాకాన్ని నగరంలో ర్యాలీగా చేపట్టి భారత్ మాతా కు.. జై... అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ బృందం, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## చెన్నేకొత్తపల్లిలో “మీ సమస్య - మా బాధ్యత”



**చెన్నేకొత్తపల్లి:మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని సచివాలయం -1 పరిధి లోని ప్రజలతో శనివారం నాడు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన “మీ సమస్య - మా బాధ్యత” అను కార్యక్రమం నిర్వహించి, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వాటి పరిష్కారాన్ని కోసం అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, సికేపల్లి పంచాయతీ అధ్యక్షుడు చెన్నకేశవ గౌడ్, తెలుగు యూత్ అధ్యక్షుడు బెస్త నాగర్జున, వడ్డీ దుర్గ, శివ, ఈ ఆర్ డి ఓ అశోక్ నాయక్,పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాల నిర్వహణ..



మడకశిర మేజర్ న్యూస్:ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సత్యసాయి జిల్లా మడకశిర పట్టణ పరిధిలో గల చీపులేటి గ్రామంలోని ఒకటి,రెండు,అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిడిపిఓ, నాగమల్లేశ్వరితో పాటు చీపులేటి,అంగన్వాడి టీచర్లు,ఆర్, సి,సౌభాగ్య, ఎన్,సవితమ్మ,స్కూల్ టీచర్స్ సూపర్వైజర్,లీలావతి, ఏఎన్ఎం, శ్రీదేవి, ఎమ్మెస్ కే చంద్రకళ,ఆశా వర్కర్,సి,శ్యామల తదితరుల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాలకు విచ్చేసిన తల్లులు గర్భవతులు, బాలింతలకు సిడిపిఓ, నాగమల్లేశ్వరి తదితరులు మాట్లాడుతూ.. తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ ఆరోగ్యం పౌష్టికాహారం, తల్లి బిడ్డల మధ్య అనుబంధం పెరుగుతుందని తెలియజేశారు.

## బిడ్డకు తల్లిపాలతో పౌష్టికాహారం..



తలుపుల, మేజర్ న్యూస్: మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు లో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వ హించారు. తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేయ స్కరం అంటూ నినా దాలు చేశారు. అనంతరం అంగన్వా డీ కేంద్రాలలో తల్లు లతో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ దీప మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లలకు తూచా తప్పకుండా ముర్రుపాలు త్రాగిం చాలని సూచించారు. తల్లిపాలు తాగితే చిన్న పిల్లలలో రోగ నిరోధక శక్తి పెరుగు తుందన్నారు. గర్భవ తులు, బాలింత లందరూ ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టి కాహారాన్ని తీసుకొని తమ పిల్లలను శక్తివంతంగా తయారు చేసుకోవాలని ,ఈ సందర్భంగా తల్లులకు తల్లిపాల ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో మండల వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## మానేంపల్లిలో తల్లిపాల వారోత్సవాలు



లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి మండల పరిధి లోని మానేంపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు సర్పంచ్ నిర్మలమ్మ, సిడిపిఓ వరలక్ష్మి, సూపర్వైజర్ జయమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్ల పాల్గొని కార్య క్రమం నిర్వహించారు. అలాగే సిడిపిఓ, సూపర్వైజర్ మాట్లాడుతూ తల్లిపాలు వారోత్సవాలను వారం రోజులు పాటు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. తల్లిపాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని, తెలిపారు. అనంతరం తల్లిపాల వారోత్సవాలు బ్యానర్ పట్టుకొని అధికారులు అంగన్వాడీ సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అలాగే లేపాక్షి 3 అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి వర్కర్ ధనమ్మ బ్యానర్ వీధుల గుండా వెళ్లి తల్లిపాలు ప్రాముఖ్య తను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి బ్లెస్సి, మహిళా పోలీస్ లక్ష్మీదేవి, ఏఎన్ఎం నాగరత్నమ్మ, ఆశలు, తల్లులు పాల్గొన్నారు.

## శ్రావణ శనివారం సందర్భంగా అన్నదానం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం మరవకొమ్మ క్రాసులో శ్రీ ఋషింగ మయ్య స్వామి పేరు మీద అన్న దానం నిర్వహించారు. శ్రావణమాసం రెండవ శనివారం సందర్భంగా శ్రీ ఋష్య శృంగ మహాముని , శింగనమల చెరువు నిర్మాత శ్రీ రంగరా యల వారి పేరు మీద ప్రతి శనివారము అన్నదాన కార్యక్రమం దాతల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతోంది. అన్నదాన కార్యక్రమం శివపురం గ్రామానికి చెందిన పట్రాగొల్ల రాముడు,పట్రా నాగరాజు రాజమ్మ దంపతులు,శ్రీకాంత్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు రాంచరణ్ ,పెద్ద వెంకటప్ప , పట్రా ప్రసాద్, చిన్న తిరుపతయ్య,రాజు,పట్రా రాజు, తిరుమలయ్య, రామ్మోహన, నారాయణస్వామి, ఎర్రప్ప, గంగరాజు, రుషింగమయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందికుంట చేతుల మీదుగా వెబ్ సైట్ఆవిష్కరణ



కదిరి, మేజర్ న్యూస్: ఓబిసి విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ నాయకులు యూఎన్ఆర్ నాగేశ్వ రరావు ఆధ్వర్యంలో రూపొందించిన వెబ్సైట్లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ శనివారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి చింతా నాగరాజు, బిసి విద్యార్థి నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కులములో వెనుకబాటు తనము ఉండేమో కానీ మన ఆలోచనలలో వెనుకబాటు తనం ఉండకూడదు.. మన పోరాటంలో కూడా ఉండకూడద ని తెలిపారు. ఓబీసీ విద్యార్థులు అందరిని ఒక త్రాటి మీదకు తీసుకువచ్చి పోరా టాలు చేస్తున్న విద్యార్థి నాయకులను అభినందించడం జరిగింది.

# తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన ర్యాలీ

హిందూపురం మేజర్ న్యూస్ : ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఆగస్టు 1 నుండి 7 వరకు తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని హిందూపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వరలక్ష్మి ఆదేశాల మేరకు, సూపర్వైజర్ అనిత సూచనలతో హిందూపురం పట్టణంలోని 30 వ వార్డు న్యూ హస్నాబాద్‌లో గల మూడవ అంగ న్వాడీ కేంద్రంలో అంగన్వాడి కార్యకర్త రాజేశ్వరి ఆధ్వర్యంలో తల్లిపా ల వారోత్సవాల సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో గర్భ వతులు, తల్లులతో సమావేశం ఏర్పాటు చేసి, ర్యాలీ నిర్వహించి, గర్భ వతులు బాలింతలకు, తల్లిపాల విశిష్టత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త రాజేశ్వరి మాట్లాడుతూ గర్భవతిగా ఉన్నప్పుడు మంచి ఆహారం తీసుకోవడం వల్ల పిల్లలకు తల్లిపాలు సమృద్ధిగా లభిస్తాయని తెలియజేశారు.తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల గర్భ క్యాన్సర్ ను నివారించవచ్చు ,బిడ్డకు బిడ్డకు ఎడమ ఉండేలాగా వీలు పడుతుంది, తల్లిపాలు బిడ్డకు అన్ని రకాల



శ్రేయస్కరమని ,తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా లాగా పనిచేస్తుందని పాలు ఇచ్చే సమయంలో తల్లి ప్రశాంతంగా ఇవ్వడం వల్ల బిడ్డ ఆరోగ్యం బాగుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడి కార్యకర్త రాజేశ్వరి, ఆయా అఫ్రీన్, గర్భవతులు, బాలింతలు, అంగన్వాడి కేంద్ర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



నల్లమాడ, మేజర్ న్యూస్ :పుట్టపర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి జన్మదిన వేడుకలను పెద్దకోట్లపల్లి ఆంజ నేయ స్వామి సన్నిధి లో శనివారం తెదేపా నాయకులు, కార్యక ర్తలు పూజల నిర్వ హించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి శుభా కాంక్షలు తెలియ జేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయు డు, వెంకటరమణ నాయుడు, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కుటుంబ సభ్యులు నిండు నూరేళ్ల సుఖ సంతోషాలు ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆంజనేయ స్వామి పూజల నిర్వహించి నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో శివ శంకర్ నాయుడు, కొండ్రెడ్డి బయారెడ్డి, పాపా రాయుడు, కే శ్రీనాథ్, అరవింద్ బాబు, దొన్నికోట, ఆంజ నేయులు, అంజి డి రామప్ప, రామాంజ నేయులు, అభినయ్ గౌడ్, రామప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట.

### - మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

### రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి

మడకశిర మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వంలో రైతులకు పెద్ద పీట వేస్తూ రైతాంగానికి మొదటి విడత పెట్టుబడి నిధిని అందిస్తూ వారికి పంట పెట్టుబడి సాయంగా అందించి వారిని ఆదుకుంటున్నది కూటమి ప్రభుత్వం అని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. స్థానిక పట్టణంలోని రైతు సేవా కేంద్రం ఆవరణలో శనివారం వ్యవసాయ అధికారులు ఏర్పాటుచేసిన నియోజక వర్గస్థాయి అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ 2025 - 26 సంవత్సరం మొదటి విడత పెట్టుబడి నిధి విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల జి తిప్పేస్వామి, గురుమూర్తి స్వామి, మార్కెట్ యార్డ్ చైర్మన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నియోజకవర్గం లో మొత్తం 43,3 00 మంది రైతులకు గాను 29.52 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసి రైతుల యొక్క ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు.. దీనికి సంబంధించిన మెగా చెక్కును రైతులకు వారు అందజేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మడకశిర రెవెన్యూ స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ రెడ్డి, తహసిల్దార్ హసీనా సుల్తానా, మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, వ్యవసాయ అధికారులు తిమ్మప్ప, నాగరాజు, మండల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు, మార్కెట్ చైర్మన్, మార్కెట్ కమిటీ మెంబర్లు సింగల్ విండో మెంబర్లు, క్లస్టర్ ఇన్చార్జులు, కౌన్సిలర్లు, ప్రధాన కార్యదర్శులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగా మంజూరైన వితంతు పింఛన్లు పంపిణీ



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యా లయంలో శనివారం కొత్తగా 18 వితంతు పింఛన్లు పంపిణీ చేశారు. వృద్ధాప్య పింఛన్ పొందుతూ తమ భర్తలు మృతి చెందడంతో వారి స్థానంలో స్పౌజ్ కేటగి రీ కింద వితంతువు లకు కొత్తగా మంజూరైన పింఛన్లు ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ వితంతు వులకు క్యాటగిరీ కింద ఎలాంటి దరఖాస్తు చేయకుండానే వితంతు పింఛను మంజూరైనట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ఇలాంటి వెసులుబాటు ఉండేది కాదని, వృద్ధాప్య పింఛన్ పొందుతున్న భర్త మృతి చెందిన మరుసటి నెలలో బాధిత వితంతువుకు ఎలాంటి దరఖాస్తు చేయకుండా నే స్పౌజ్ కేటగిరీ కింద పింఛను మంజూరు చేయడం తమ అదృష్టంగా బాధితులు సంతో షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఆదినా రాయణ, నాయకులు జయప్ప, ఆనంద్ కుమార్, శివ శంకర్ గౌడ్ , అంగడి అంజి, విరశేఖర్, సెక్రటరీ నాగరాజు, సైపుల్ల, గంగులయ్య, మూర్తి,సిబ్బంది మంజుల, పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్టు

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని కటా రుపల్లి గ్రామ శివారు లో గొల్లపల్లి వద్ద శుక్రవారం రాత్రి సమ యంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అంద డంతో ఎస్ఐ రవికు మార్ సిబ్బందితో పాటుగా దాడులు చేయడం జరిగింది. 6 మందిని అదుపు లోనికి తీసుకొని రూ. 4,330 లు నగదును స్వాధీనం చేసుకు న్నట్లు ఎస్ఐ రవికు మార్ తెలిపారు. ఈ దాడులలో జమిందార్ గంగాధర్, కానిస్టేబుల్ రవి ,భాస్కర్, సుధాకర్ రెడ్డి, అనూష పాల్గొన్నారు.

## తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానం

అమడగూరు, మేజర్ న్యూస్ : తల్లిపాలు శిశువుకు అమృతంతో సమా నమని ఇవే బిడ్డకు శ్రీరామ రక్షా అని మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగా దేవి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని పులుకుం టపల్లిలో తల్లిపాల వరోత్సవాలు ఐసిడి ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. తొలిత పులుకుంటపల్లి గ్రామంలో అంగన్వాడి సిబ్బంది, చిన్నారులు, తల్లిదండ్రులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐ సి డి ఎస్ సూపర్వైజర్ గంగాదేవి మాట్లా డుతూ తల్లిపాలు శిశువుకు ఓ అమ్మ తంలా పనిచేస్తుందని ఆమె తెలిపారు. బిడ్డ పుట్టినప్పటినుంచి కనీసం ఆరు నెలలు పాటు బిడ్డకు తల్లిపాలు పట్టాలన్నా రు. ప్రతి ఏడాది ఆగస్టు మొదటివారం లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటున్నామని ఆమె గుర్తు చేశారు. నవజాతి శిశువులు సరైన ఎదుగుదల పట్ల తల్లిపాలు ప్రాము ఖ్యతపై అవగాహన కల్పించడమే ఈ వారోత్సవాలు ముఖ్య ఉద్దేశం ఉన్నారు. ఈ పరిస్థితులలో శిశువులకు పట్టాల్సిన అవసర వాటి వల్ల కలిగే ప్రయోజనాలు పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించ మన్నారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడి కార్యకర్తలు అశ్వ సమ్మ, సునీత, లక్ష్మీ దేవమ్మ, సుగుణ, సుధా, అరుణ జ్యోతి, బిబి, నిర్మల చిన్నా రులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వమే నిజమైన రైతు ప్రభుత్వం

**– నియోజవర్గంలో 21,827 మంది రైతులకు రూ.14 కోట్ల 80 లక్షలు – హిందూపురం ఎంపీ పార్థసారథి**



**హిందూపురం మేజర్ న్యూస్:** ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లోని మరో సంక్షేమ పథకం అమలు చేస్తున్నదని రాష్ట్రవ్యాప్తంగా 46 లక్షలకు పైగా రైతులకు రూ. 20 వేలు వారి ఖాతాలో జమ అవుతుందని రైతు సంక్షేమం కోసం, ప్రతిష్టాత్మకమైన రైతు ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని ఎంపీ పార్థసారథి పేర్కొన్నారు. శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు అన్నదాత సుఖీభవ, సీఎం కిసాన్ కార్యక్రమాన్ని హిందూపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ నారాయణ రెడ్డి అధ్యక్షతన శనివారం స్థానిక మార్కెట్ ఆవరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ పార్థసారథి, సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజినప్ప, మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ ,రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు ఆనంద్, పరిమళ, మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్ కుమార్, నాగరాజు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో వైసిపి ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అందించే రాయితీలతో పాటు కేవలం 13000 మాత్రమే ఇచ్చారని. దాన్ని కూడా అనేక ఆంక్షలు విధించి చాలామంది రైతులకు పథకం అమలు కాకుండా చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6000 తో పాటు రూ.14000 కలిపి రూ.20 వేలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రైతుల ఖాతాల్లోకి జమ అవుతుందని తెలిపారు. పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ నియోజకవర్గంలో 22 వేల మంది రైతులకు రూ.14 కోట్ల 80 లక్షల 13 వేలు దాకా లబ్ది పొందడం జరుగుతుందన్నారు. ఇంకా రైతుల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందని 90 శాతం సబ్సిడీతో బిందు సేద్యం, సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలు, పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు పంటల పైన అవగాహన కల్పిస్తూ రైతుల సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగం అనంతరం దర్శి లో కార్యక్రమం ప్రారంభం కాగానే నాయకులు మెగా చెక్కును విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు వెంకటేష్, మండల కన్వీనర్లు రాము ,వెంకటాపురం అభి, అవగంటి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శులు రామాంజనమ్మ, ఆర్ఎంఎస్ షఫీవుల్లా, కౌన్సిలర్లు రాఘవేంద్ర ,అయుబ్, అంజలి రెడ్డి నాయకులు రంగారెడ్డి, జయప్ప, సూర్య ప్రకాష్, దేవరకైతేపల్లి అంజినప్ప, అమర్నాథ్ ,భాస్కర్, దుర్గా నవీన్, సింగల్ విండో అధ్యక్షురాలు చెన్నమ్మ, ఆది నారాయణ, రామకృష్ణారెడ్డి , రైతులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రాకారోత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రాకారోత్సవం అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ, భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి, ప్రత్యేక పల్లకి కొలువు దీర్చారు. తదుపరి సతీ, సమేత శ్రీవారికి ప్రత్యేక పూజలు జరిపి, స్వామివారిని ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. తదనంతరం భక్తుల దర్శనార్థం ఉత్సవమూర్తులను ఆలయ ముఖ మండపంలో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండు రావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దండా వెంకటేశులు, నరసింహులు, ప్రకాష్, రాఘవేంద్ర సమస్త భక్తజనం పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు

# రైతుల కళ్ళల్లో ఆనందం నింపిన ముఖ్యమంత్రి

**– అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట**



కదిరి, మేజర్ న్యూస్ :ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద ఏడాదికి 20వేల రైతుల ఖాతాల్లో ఇస్తామని హామీ ఇచ్చి నేడు అమలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. శని వారం పట్టణ సమీపంలోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ పరిశోధన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 44 981 రైతుల ఖాతాలలో రూ.30.63 కోట్లు లబ్ధి దారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని వివరించారు. నియోజవర్గం లోని ప్రతి చెరువుకు నీరు అందించే కార్యక్రమం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. భాగంగానే హంద్రీనీవా సుజల స్రవంతి పథకం కింద తలుపుల మండలం ఎన్ పి కుంట మండలాలకు సంబంధించి హంద్రీనీవా కాలువను పూర్తి చేయడంతో పాటు నీటిని అందిం చడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే గాండ్లపెంట మండలానికి సైతం హంద్రీనీవా జలాలను తీసుకొచ్చి ఆ మండ లాన్ని సస్యశ్యామలం సైతం చేస్తామని తెలిపారు. రైతన్నలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా 90% సబ్సిడీతో, ఎస్టి ఎస్సీ రైతులకు 100% సబ్సిడీతో మంజూరు చేశారని తెలిపారు. అన్నదాతల కళ్ళల్లో ఆనందం నవ్వుతూ రైతుల ఇళ్లలో పండుగ వాతావరణన్ని అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. సూపర్ సిక్స్ హామీ లను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తుంటే ప్రతిపక్ష జగన్మోహన్ రెడ్డికి మతి భ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. పరామర్శల పేరిట జగన్మోహన్ రెడ్డి ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నా రని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నారని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అంతేకాకుండా త్రిప్పు ఉద్యానవన పంటల వైపు దృష్టి సారించాలని ఆదాయాన్ని పెంచే మార్గాలను రైతుల సైతం అన్వేషించాలని తెలిపారు. రైతాంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని రైతుల సమస్యల పరిష్కా రానికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీవో ఎన్ వి ఎస్ శర్మ,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి పవన్ కుమార్ రెడ్డి, బిజెపి నాయ కులు కేశవరెడ్డి, జనసేన ఇన్చార్జ్ భైరవ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షా దున్నిసా, మహిళా నాయకురాలు పర్వీన్ భాను, నాయకులు కేఎస్ బహావుద్దీన్, నాయకులు రైతులు పాల్గొన్నారు.



# కేసుల పరిష్కారానికి సహకరించండి

**– సెప్టెంబర్ 13న జాతీయ మెగా లోక్ అదాలత్**

**– అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ**

హిందూపురం మేజర్ న్యూస్: – పోలీసులు, న్యాయవాదులు కేసుల పరిష్కారానికి సహకరించాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ కోరారు. శనివారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్య లతో కలిసి జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సెప్టెంబర్ 13 వ తేదీన ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు.రాజీ కా దగిన కేసులను పోలీసులు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా చెక్ బౌన్స్, బ్యాంక్, భరణం, సివిల్ కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ల వారీగా ఎన్ని కేసులను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసులు ముందుగానే కేసులను పరిష్కరించేందుకు కూడా వీలుగా ప్రీ సిట్టింగ్ సైతం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కేసుల పరిష్కారానికి న్యాయశాఖ పరంగా అవసరమైన సహకారం అందిస్తామని ఏడీజే తెలిపారు. ఈ సమావేశంలో వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, న్యాయవాదులు సుదర్శన్, సిద్దు, గోపాలకృష్ణ, సంతోషి కుమారి, నవేరా, రవిచంద్ర లతో పాటు ఆయా న్యాయస్థానాల సిబ్బంది పాల్గొన్నారు.

### అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం

# మొదటి విడత అమలు కార్యక్రమం

**-పాల్గొన్న అధికారులు, నాయకులు, రైతులు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల కొరకు తెచ్చిన పథకం అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం, ఈ పథకం మొదటి విడత అమలు కార్యక్రమం పంచాయతీ కార్యాలయం నందుశనివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏవో పృథ్వీ సాగర్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీపీ పెద్దన్న, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ ఎంపీటీసీలు కంచిరాముడు, లక్ష్మీబాయి జనసేన మండల కన్వీనర్ సుధీర్ పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. 2వ తేదీ శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నదాత సుఖీభవ- పీఎం కిషన్ పథకం 2025 -26 మొదటి విడుదల ప్రారంభోత్సవం సందర్భంగా మండలంలో కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఏవో అన్నారు. అనంతరం మాట్లాడుతూ ఈ పథకం బెలుగుప్ప మండలంలోని 8262 మంది రైతు కుటుంబాలకు సంవత్సరానికి రూ.20,000లు చొప్పున మూడు విడతల్లో జమ చేయడం జరుగుతుందని, మొదటి విడత రూ.7000లు శనివారం జమ చేయడం జరిగిందని, మొదటి విడత గాను రూపాయలు రూ.5,78,34000లు బెలుగుప్ప మండలానికి విడుదల చేయడం జరిగిందన్నారు. తహసిల్దార్ మాట్లాడుతూ రైతులకు ఏమైనా అన్నదాత సుఖీభవ పథకంలో రెవెన్యూ సమస్యలు మా పరిధిలో ఉంటే కచ్చితంగా సమస్య తీరుస్తామన్నారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నదాత సుఖీభవ కార్యక్రమం ప్రారంభించారని, ఇది రైతుల ప్రభుత్వమని ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. వైయస్సార్ ప్రభుత్వంలో 13500 మాత్రమే రైతు భరోసా ఇచ్చేవారని ఐదు సంవత్సరాలలో రైతులకు డ్రిప్పు వైఎస్ఆర్ ప్రభుత్వం ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వం 10 ఎకరాలు లోపు ఉన్న రైతులకు 90% సబ్సిడీతో, ఎస్సీ ఎస్టీ వారికి నూరు శాతం సబ్సిడీతో డ్రిప్పు రైతులకు అందించడం జరుగుతుందని, అలాగే ఉచితంగా నాలుగు కేజీలు కందులు ఇవ్వడం జరిగిందని, తల్లికి వందనం ఎంతమంది విద్యార్థులన్న ఇవ్వడం జరిగిందన్నారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇవ్వడం జరిగిందని, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీ లో భాగంగాఒక్కొక్కటి నెరవేర్చుకొని పోతుందని, ఆగస్టు 15వ తేదీ మహిళలకు ఉచిత బస్సు కార్యక్రమం ప్రారంభిస్తారని, మండలంలో మూడు కోట్ల 50 లక్షలతో సిసి రోడ్లను నిర్మించామని, అలాగే ఆవులన్న, కాలువపల్లి రామసాగరం, విరుపాపల్లి బిటి రోడ్ల మంజూరయ్యాయని, బూదిగుమ్మ బ్రిడ్జికి 91కోట్లు మంజూరు చేశారని, ఈ అభివృద్ధి పనులు ఆర్థిక మంత్రి కేశవ్ చొరువుతోనే జరుగుతున్నాయన్నారు. బెలుగుప్పలో పంచాయతీ కార్యాలయంను సుందరంగా తీర్చిదిద్దామన్నారు. త్వరలోనే తహసిల్దార్ కార్యాలయం పాత ఆసుపత్రిని మరమ్మతులు చేసుకుని అందులో మార్చడం జరుగుతుందని తెలిపారు. మంత్రి పయ్యావుల కేశవ్ ఉరవకొండ నియోజవర్గంను, అలాగే బెలుగుప్ప మండలంను అభివృద్ధి బాట పట్టిస్తారన్నారని తెలిపారు. అనంతరం రైతులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ ఈశ్వరప్ప, ధనుంజయ రెడ్డి, ఈ అగ్రికల్చర్ సిబ్బంది నాగమణి, తిమ్మారెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పంట పొలాలకు నీరు అందించాలి




గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతలైన రైతులను బిచ్చగాళ్ళమాదిరి చూస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి జగదీష్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరై మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్, రైతే దేశానికి వెన్నెముకని, అన్నదాత సుఖీభవ అంటూనే, రైతులను బిక్షగాల మాదిరి చూస్తూ, కేంద్రం రూ.2000లు రాష్ట్ర ప్రభుత్వం 5000రూపాయలు ఇస్తూ బిక్షం వేసినట్లు వేస్తున్నారుని దీనికి ఆర్భాటమైన ప్రకటనలు చేస్తూ కాలయాపన చేస్తూ వారు ఇచ్చే ఏడాదికి 20 వేల రూపాయలు రైతుకు ఒక వారానికి కూలీలకు సరిపడే మొత్తం కూడా రాదు అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలోని రైతుల పరిస్థితులు చూసి సహాయం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాయలసీమ సుభిక్షమన్నారు పట్టిసీమ పూర్తి అయితేనే రాయలసీమ సస్యశ్యామలంగా ఉంటుందని అది రెడీ అయి ఎనిమిది పది సంవత్సరాలు అవుతున్న ఇప్పుడు రాయలసీమకు నీళ్లు ఇస్తామని గోదావరి జిల్లాలను మనకు చర్ల తీసుకొచ్చి రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చెప్పడం సిగ్గుచేటుని అన్నారు. ఎన్నిసార్లు రాయలసీమని మోసం చేస్తారని మండిపడ్డారు. కొన్ని డ్యాముల్లో నీరు పుష్కలంగా ఉన్నాయి శ్రీశైలం తుంగభద్ర గండికోటలో నీటిని పంట పొలాల్లోకి పంపించడానికి డిస్ట్రిబ్యూటర్లు లేవు, పిల్ల కాలువ లేవు, వాటిని ఏర్పాటు చేయడానికి పూనుకోక 80 వేల కోట్లతో ఖర్చుయ్యే మనకు చెట్లకు నీళ్లు తీసుకొని వస్తామని చెప్పడం చాలా సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వం వెంటనే డిస్ట్రిబ్యూటర్ ను ఏర్పాటు చేసి పంట పొలాలకు నీరు అందించాలని ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి గోవిందు, సిపిఐ డివిజన్ కార్యదర్శి వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి బి మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ నాయకులు మల్లయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హాకీ పోటీలకు సత్యసాయి జిల్లా క్రీడాకారిణులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 1వ తేదీ నుండి 12వ తేదీ వరకు కాకినాడ లో జరుగుతున్న 15వ జాతీయస్థాయి జూనియర్ మహిళల హాకీ పోటీలలో పాల్గొనబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు సత్యసాయి జిల్లాకు చెందిన సింధు, ప్రవిత ఎంపిక కావడం జరిగిందని హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు, శ్రీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రెటరీ బి. సూర్యప్రకాష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జూన్ నెలలో భీమవరంలో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో సత్యసాయి జిల్లా జట్టు మూడవ స్థానంలో నిలవడం జరిగింది అని తెలిపారు. అక్కడ ప్రతిభ కనపరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఎంపికైన క్రీడాకారిణిలను సూర్య ప్రకాష్ తో పాటు సత్యసాయిజిల్లా అధ్యక్షులు బీ.వీ శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులు బండి వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్, వైస్ ప్రెసిడెంట్ ఉడుముల రామచంద్ర, గౌరీ ప్రసాద్, మహమ్మద్ అస్లాం, ఊకా రాఘవేంద్ర, ట్రెజరర్ అంజన్న, జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్, చందు, సత్య సాయి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ హాకీ కోచ్ హుస్సేన్ డైరెక్టర్లు మారుతి, ఇర్షాద్, అమునుద్దీన్, కిరణ్, హర్షం వ్యక్తం చేసి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా ఏడు శనివారాల వ్రతం - ఆలయ కమిటీ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీనివాస నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏడు శనివారాల వ్రతములు (నాల్గవ వారం) ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 40మంది మహిళలచే ఈ వ్రతమును నిర్వహించినట్లు అర్చకులు రాజేష్ ఆచార్యులు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ధర్మకర్తలు చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్, జింకా రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు చెన్నం శెట్టి రమేష్ లు వ్రతమునకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలను తాము నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్చకులు రాజేష్ వెంకటేశ్వర స్వామి వారిని వివిధ పూలమాలలతో పట్టు వస్త్రాలతో తులసి ఆకులతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. 40మంది మహిళలు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని ముందు పెట్టి సాంప్రదాయ పద్ధతిలో సామూహికంగా ఈ వ్రతములను నిర్వహింపజేశారు. ఇటువంటి వ్రతాలను ఆలయంలో చేపట్టడం పట్ల భక్తాదులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## హనిమిరెడ్డి పల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హనుమ రెడ్డిపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో ఏఎన్ఎం పార్వతి, మహిళా పోలీస్ పావని, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్ల పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సూపర్వైజర్ మాట్లాడుతూ తల్లిపాలు వారోత్సవాలను రెండో రోజు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని, పుట్టిన అరగంట లోపు పాలు పట్టాలని, బిడ్డకు ముర్రుపాల మొదటిగా ఆరు నెలల వరకు తల్లిపాలు కొనసాగించాలని, ఇతర పానీయాలు తాగించకూడదని, గర్భిణి, బాలింతలకు అవగాహన కల్పించడం జరిగింది, తల్లిపాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తెలిపారు.

## రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయండి - పిడీఎస్యు ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఆగస్టు 4, 5, 6వ తేదీలలో నంద్యాల నగరంలో జరుగు పీ డీ ఎస్ యూ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కణేకల్ డివిజన్ పీడీ ఎస్ యూ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేకంగా విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం కోసం నంద్యాల నగరంలో జెకె ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర క్లాసులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రాష్ట్ర క్లాసులకు రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరైతున్నారని అన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తూ విద్యా వ్యవస్థని ప్రైవేటీకరణ, కాసాయికరణ చేయడానికి సిద్ధమైందని అన్నారు. విదేశీ విశ్వవిద్యాలయంలను దేశంలోకి ఆహ్వానిస్తూ యూనివర్సిటీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రాథమిక పాఠశాలలను మూసివేసే జీవో 19, 20లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. యువగలం పాదయాత్రలో విద్యారంగానికి ఇచ్చినటువంటి హామీలు నారా లోకేష్ తక్షణమే అమలు చేయాలని అన్నారు. పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ దూరం చేసే జీవో నెంబర్ 77ను ఎప్పుడు రద్దు చేస్తావో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 6400కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ధరలు అనుగుణంగా మేస్ కాస్మెటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నంద్యాల నగరంలో జరుగు రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులు జయప్రదం చేయాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ కణేకల్ మండలం అధ్యక్షులు మహీంద్రా, నాయకులు హరి కృష్ణ, సురేష్, మహీంద్రా, పవన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో
# పాఠశాలకు 10 ఫ్యాన్‌లు , ఆటల పరికరాలు వితరణ

**పాఠశాల అభివృద్ధిలో భాగం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చిన పూర్వ విద్యార్థులు.**



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** మండలంలోని ఆత్మకూరు గ్రామంలో జిల్లా పరిషత్తు పాటశాలలో శనివారం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పాఠశాలకు 10 ఫ్యాన్‌లను, అటల పరికరాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముసుగు శ్రీనివాసులు హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ప్రస్తుత విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ముసుకు రాజశేఖర్ , ముసుకు ఈశ్వరయ్య, సి పి రాఘవరెడ్డి, కళ్ళే శివయ్య, బిల్లే ప్రతాప్,అంకె తేజలు మాట్లాడుతూ, తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధిలో భాగం కావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. “మా బాల్యం, భవిష్యత్తుకు పునాది వేసిన ఈ పాఠశాలకు ఏదైనా సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ ఫ్యాన్‌ల వితరణ కార్యక్రమాన్ని చేపట్టాం. వేసవి కాలంలో విద్యార్థులు వేడి వల్ల ఇబ్బంది పడకుండా ఉండాలనే ఆలోచనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం,” అని తెలిపారు. భవిష్యత్తులో కూడా పాఠశాలకు అవసరమైన సదుపాయాలు కల్పించడానికి తమ సంఘం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవులు మాట్లాడుతూ, పూర్వ విద్యార్థుల సంఘం చేసిన ఈ సహాయానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. “పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర ఎంతో కీలకం. వారు కేవలం ఆర్థికంగానే కాకుండా, తమ అనుభవాలను పంచుకోవడం ద్వారా కూడా ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తినిస్తారు,” అని పేర్కొన్నారు. ఈ ఫ్యాన్‌లు, అటల పరికరాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని, వేసవిలో వారికి ఊరటనిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమం ఇతర పూర్వ విద్యార్థులకు కూడా స్ఫూర్తినిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 4వ వార్డులో స్పౌజ్ పెన్షన్లు పంపిణీ చేసిన మైనార్టీ నాయకులు



**గోరంట్ల, మేజర్ న్యూస్:** గోరంట్ల మండల వ్యాప్తంగా 203 మందికి కొత్తగా మంజూరైన స్పౌజ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి యస్. సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల మండల పరిషత్ కార్యాలయం వద్ద గోరంట్ల మండల టీడీపీ కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో స్పౌజ్ పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. అందులో భాగంగా 4వ వార్డులో స్పౌస్ పింఛన్లు డిజిటల్ అసిస్టెంట్ లక్ష్మీ తేజ,వెల్ఫేర్ అసిస్టెంట్ శిల్ప లతో పాటు మైనార్టీ నాయకులు,మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా, సహకార సంఘం డైరెక్టర్ నబీ రసూల్, మైనార్టీ నాయకులు అమానుల్లా, రఫీక్, కలిమ్ ఖాన్, ఫయాజ్, ఇలియాజ్, వసీం, ముస్తఫా, ఫక్రుల్లా, అజ్మతుల్లా తో పాటు టిడిపి నాయకులు పాల్గొని దస్తగిర్ సాబ్ చనిపోగా ఆయన భార్య బీబీ జాన్ కు స్పౌస్ పింఛన్ రూ.4000లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫించన్ దారులు రాష్ట్ర ముఖమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి సవితమ్మకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సహకార సంఘం డైరెక్టర్‌కు ముస్లిం మైనార్టీల ఘన సన్మానం



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణంలోని 3వ వార్డుకు చెందిన టిడిపి నాయకులు నబీ రసూల్ ను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల సహకార సంఘం డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా
జమియత్ ఉలమా-ఏ-హింద్ గోరంట్ల సంస్థ ఆధ్వర్యంలో సింగిల్ విండో డైరెక్టర్ నబీ రసూల్ కి ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా, జమియత్ ఉలమా-ఏ-హింద్ గోరంట్ల శాఖ అధ్యక్షులు షఫీ మౌలానా, ఉపాధ్యక్షులు అబ్దుల్లా మౌలానా, ముజీబుర్ రెహ్మాన్ మౌలానా, జమియత్ కార్యదర్శి రియాజ్, ట్రెజరర్ మునాఫ్, సభ్యులు ముస్తఫా, ముఖ్తియార్, రియాజ్, అజ్మతుల్లా (ఇంజినీర్), ఆరీఫ్ సైఫుల్లా, తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించారు.

## ముర్రుపాలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం

**- సిడిపిఓ సాజిదా బేగం**



**యాడికి, మేజర్ న్యూస్ :** మండలంలోని ఆయా గ్రామాలలోనీ పలు అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడి కార్యకర్తలు, ఆయా శాఖల సిబ్బంది సమన్వయంతో శనివారం లాంఛనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాడికి అంగన్వాడి కేంద్రం 14 రాయలచెరువు గ్రామం అంగన్వాడి కేంద్రం 2నందు సిడిపిఓ సాజిదా బేగం చిన్నారుల తల్లులను ఉద్దేశించి మాట్లాడారు. తల్లిపాల వారోత్సవాలు ప్రతి సంవత్సరము నిర్వహిస్తామని, అయితే ముర్రుపాలు చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుందని, తల్లిపాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ఆగస్టు ఒకటి నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తామని తల్లిపాల విశిష్టత గురించి, చిన్నారులకు వివిధ దశలలో తల్లిపాలు వలన కలిగే సత్ఫలితాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శంషాద్ బేగం అంగన్వాడి కార్యకర్తలు మహాలక్ష్మి, గీతిక, కుమారి, ఆదిలక్ష్మి, రాయల్ చెరువు అంగన్వాడి కార్యకర్తలు పార్వతి, సుగుణ, అనసూయ, శివలక్ష్మి, సుజాత, సునీత ఆయా శాఖల సిబ్బంది, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిని తరిమేద్దాం

**- టీబీ అధికారి అశోక్**

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** మనమందరము కలిసి క్షయ వ్యాధిని తరిమి వేయాలని ప్రజల్లో చైతన్యం అవగాహన కల్పిస్తే క్షయ వ్యాధిని అంతమొందించవచ్చని టీబీ సూపర్వైజర్ అశోక్ తెలిపారు. కనేకల్ మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో క్షయ వ్యాధి పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టీబీ సూపర్వైజర్ అశోక్ మాట్లాడుతూ ట్యూబర్ క్యూలో సిన్ క్రిముల వల్ల వ్యాధి వ్యాపించే అవకాశం ఉందన్నారు. సాధారణ వ్యక్తులు కన్నా హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఈ వ్యాధి ద్వారా పడుతున్నారని వ్యాధి సోకనవారు వెంటనే చికిత్స తీసుకోవాలని తెలిపారు. సకాలంలో వెంటనే చికిత్స తీసుకోవాలని సాధారణ మందులకు లొంగని మొండి వ్యాధిగా మారుతుందన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు దీర్ఘకాలంగా దగ్గు రావడం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, అలసట శ్వాస ఆడక పోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం లాంటివి ఉంటే డాక్టర్లు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ అశోక్ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## సామాన్య కుటుంబంతో మంత్రి సత్యన్న భేటీ

**- పేదింటి కార్యకర్త రమేష్ యాదవ్ ఇంటికి వెళ్లి ఆశ్చర్యపరిచిన సత్య కుమార్ యాదవ్**
**- ఆనంద డోలికల్లో రమేష్ కుటుంబం**



ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని శివా నగర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు వెళ్లిన మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యక్రమం ముగింపు అనంతరం ఆ వార్డులో నివాసముంటున్న బిజెపి సామాన్య కార్యకర్త రమేష్ యాదవ్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో మమేకమై వారిచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించి వారిని ఆనందింపజేశారు. రమేష్ యాదవ్ కుటుంబ సభ్యులతో దాదాపు రెండు గంటల పాటు కేటాయించడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. మంత్రి కూడా ఒక సామాన్య లారీ డ్రైవర్ కుమారుడైనందువల్ల ఆయన సామాన్య పేద లంటే మమ కారముతో, ఆప్యాయతతో పలకరిస్తాడు అనటం పార్టీలో చెబుతుంటారు. వాటిని ప్రత్యక్షంగా అందరి సమక్షంలో శుక్రవారం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమం అనంతరం సామాన్యుడి తో సత్తన్న భేటీ కావడం పార్టీలో పలువురిని ఆశ్చర్యచితుని చేసింది. రమేష్ యాదవ్ ఇంటిలో అందరూ సత్తన్నతో సెల్ఫీ బహు ఆనందాన్ని ఇచ్చిందని తెలియజేశారు.

## తల్లిపాలు బిడ్డలకు అమృతం లాంటివి

**- ఐసిడిఎస్.సి డి పి ఓ... లక్ష్మి.**



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం రూరల్ ప్రాంతం లోని దర్శనమల సెక్టార్ పరిధిలోని మాల గుండ్లపల్లి ధర్మవరం పట్టణంలోని దుర్గా నగర్ సెక్టార్ పరిధిలో శనివారం తల్లి పాల వారోత్సవాలు అంగన్వాడి కేంద్రాలలో సిడిపిఓ లక్ష్మి, సూపర్వైజర్ శైలజ మరియు మాలగుండ్లపల్లి సూపర్వైజర్ వాణి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మి మాట్లాడుతూ...... తల్లిపాల వారోత్సవాలను ఈ సెక్టార్ పరిధిలో నిర్వహించినట్లు తెలిపారు. తల్లిపాలు బిడ్డకు ఎంత అవసరమో.. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. బిడ్డ 6 నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర ద్రవ పదార్థాలు త్రాగించకూడదని, బిడ్డ పుట్టిన గంటలోనే తల్లి యొక్క పసుపు రంగు చిక్కటి పాలు అమృతం లాంటివని ఆమె పేర్కొన్నారు. వీటి ద్వారా బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయని తెలిపారు. తల్లిపాలు బిడ్డ శరీరానికి, మెదడుకు కూడా పోషణను ఇస్తుందన్నారు. తల్లిపాలలో ఉన్న పోషక గుణాలు మరియు ఏ ఇతర పాలల్లో ఉండవని స్పష్టం చేశారు. ముఖ్యంగా తల్లిపాలు శిశువు ను న్యూమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాదకర వ్యాధుల నుండి కాపాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్, గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండలంలో కానిస్టేబుళ్లుగా పలువురి ఎంపిక







**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువపల్లి, గుండ్లపల్లి, వీరాంజనేయ కొట్టాలకు చెందిన పలువురు యువతులు, యువకులు కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు. కాలువపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు ఆక్కులన్న, గాయత్రి, మరియు తిలక్, గుండ్లపల్లి గ్రామానికి చెందిన బిందు, వీరాంజనేయ కొట్టాలకు చెందిన మనోజ్ సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించారు. వీరికి పోలీస్ ఉద్యోగాలు రావడంతో వారి వారి గ్రామాల్లో గ్రామ ప్రజలు, బంధువులు, తోటి మిత్రులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## ఘనంగా తెదేపా నాయకుడు జయరాం చౌదరి జన్మదిన వేడుకలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు హనుమాపురం సర్పంచ్ జయరాం చౌదరి 68వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కనేకల్లు మండల పరిధిలోని ఎన్ హనుమా పురం గ్రామంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు సర్పంచ్ జయ రామ చౌదరి పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులందరు కలిసి శనివారం వారి స్వగృహంలో తెలుగుదేశం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని 67 సంవత్సరాలు దాటి నుంచి 68 సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా అందరూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వేలూరు మరియప్ప, శరభన్న గౌడ, అశోక్, మహేష్, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొన్నారు.




## ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించండి..

### – ఫ్యాప్టో అనంతపురం జిల్లా శాఖ...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాష్ట్ర ఫ్యాప్టో సంఘం పిలుపుమేరకు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, సెక్రటరీ జనరల్ పురుషోత్తం ఆధ్వర్యంలో ఆగస్టు 2వ తేదీన అనంతపురం జిల్లా కలెక్టరేట్ ముందు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ ఆర్థిక బకాయిలు చెల్లించాలని, ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల నుండి విముక్తి కలిగించాలని, ఉపాధ్యాయులకు స్వేచ్ఛగా పాఠశాలల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని,నూతనంగా అప్గ్రేడ్ అయిన స్థానాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు తక్షణమే పొజిషన్ ఐడీలు క్రియేట్ చేసి జీతాలు చెల్లించాలి,12వ పిఆర్సి, మధ్యంతర భృతి,కారుణ్య నియామకాలు సిపిఎస్ రద్దు, మెమో 57 అమలు తదితర 18 రకాల డిమాండ్ల సాధనకై ధర్నా చేశారు. అనంతరం డి.ఆర్.ఓ కి తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళవలెనని డిమాండ్లతో కూడిన మెమోరాండమ్ ను సమర్పించారు. డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఆగస్టు 12 న పెద్ద ఎత్తున రాష్ట్ర స్థాయిలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, సెక్రటరీ జనరల్ పురుషోత్తం,కో చైర్మన్లు ఓబులేషు,లింగమూర్తి, డిప్యూటీ సెక్రటరీ జనరర్లు రమణారెడ్డి, వెంకటేష్, సెక్రటరీ రత్నం, ట్రెజరర్ రహ్మాన్, ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రామాంజనేయులు, సిరాజుద్దీన్, గోపాల్ రెడ్డి, మల్లికార్జున, పిడి అసోసియేషన్ నాయకులు అక్కులప్ప, ఫ్యాప్టో సభ్య సంఘాల రాష్ట్ర నాయకులు వెంకట సుబ్బయ్య సూర్యుడు, కోటేశ్వరప్ప, రాజశేఖర్, మద్దతు తెలిపిన వైయస్ఆర్టిఏ నాయకులు నాగిరెడ్డి, శ్రీధర్ గౌడ్, ఎంఈఓ 2 అసోసియేషన్ నాయకులు రామచంద్ర, పెన్షనర్ల అసోసియేషన్ నాయకులు పెద్దన్న గౌడ్, ప్రభాకర్, లక్ష్మీనారాయణ తదితర సభ్య సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ




పరిగి మేజర్ న్యూస్:ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిగి మండలం కోడిగెనహళ్లి గ్రామంలో అంగన్వాడీ3లో సూపర్వైజర్ శంకరమ్మ ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల ఆవశ్యకత బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తల్లి పాలతోనే చిన్నారులకు ఆరోగ్యం సమకూరుతుందని నినాదాలు చేశారు. గ్రామస్థులతో కలిసి ప్రదర్శన చేశారు. సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన ప్రొటీన్స్, విటమిన్స్ తల్లిపాలలోనే లభిస్తాయని అదేవిధంగా బాల్య వివాహాల నియంత్రణకు మహిళా శిశు సంక్షేమ శాఖ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పురుషుడి వివాహం వయస్సు 21, స్త్రీల వివాహ వయస్సు 18 ఏళ్లు తప్పనిసరిగా నిర్ణయించింది. సామాజిక పరిస్థితులు అందుకు కారణం అవుతున్నాయి.బాల్య వివాహం చేసినా అందుకు ప్రోత్సహించినా చట్టరీత్యా నేరమని ప్రజలకు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థులకు అవగాహన




మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆమిదాల గొంది గ్రామంలో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి అశోక్ కుమార్ మాట్లాడుతూ, బాల్య వివాహాలను ప్రోత్సహించరాదని, నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. చట్టం ముందు ఎంతటి వారైనా సమానమేనని కావున ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అప్పుడే సులభంగా సమస్యలను పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. విద్యతోపాటు విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం వివిధ చట్టాల గురించి క్షుణ్ణంగా విద్యార్థులకు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బోధ నేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### హిందూపురం లారీ ఓనర్స్ అసోసియేషన్‌కు

# రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉంది

- నలుగురు స్వార్థపరులు తమ గుప్పెట్లో ఉంచుకోవాలని చూస్తున్నారు.
- వందలాదిమంది లారీ ఓనర్స్‌కు అన్యాయం చేయాలని చూస్తున్నారు.
- లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఇందాద్, మల్లికార్జున వెల్లడి

హిందూపురం మేజర్ న్యూస్ : లారీ ఓనర్స్ అసోసియేషన్ కు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు ఉందనీ ప్రస్తుత లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఇందాద్ ,మల్లికార్జున తదితరులు పేర్కొన్నారు. అయితే ఇటీవల కాలంలో నలుగురు స్వార్థపరులు దానిని వారి గుప్పిట్లో ఉంచుకొని వందలాదిమందికి నోట్లో మట్టి కొట్టేలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. శనివారం స్థానిక క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లారీ ఓనర్స్ అసోసియేషన్ ద్వారా వేలాది కుటుంబాలు జీవనం గడుపుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు హిందూపురం తూముకుంట ప్రాంతంలో పారిశ్రామిక వాడను నిర్మించారు. ఇప్పుడు ఆయన తనయుడు పద్మభూషణ్ అవార్డు గ్రహీత హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పారిశ్రామిక వాడలు అంచలంచలుగా అభివృద్ధి జరిగేందుకు ప్రణాళిక రూపొందించారు.ఈ కోణంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ద్వారా జీవనం గడుపుతున్న వేలది కుటుంబాలకు ఆయన బాసటగా నిలిచారు. అయితే గతంలో అసోసియేషన్ లో లారీలను ఏర్పాటు చేసుకుని జీవనం గడుపుతున్న వారు కొంతమంది స్వార్థపరుల వల్ల పూట గడవక కూలీలుగా కూడా మారిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. లేపాక్షి కి చెందిన టిడిపి నాయకుడు గోవిందు దౌర్జన్యం చేస్తూ అక్రమ సంపాదనకు పాల్పడ్డారన్నారు. ఆయనతోపాటు హుమయున్, అంజాద్ లు ప్రైవేట్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని అక్రమ దందాకు పాల్పడుతున్నారన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు




చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహించారు. దీంతో అసోసియేషన్ లో లారీలకు లోడ్ దొరక్క ఈఎంఐలు కట్టలేక ఉన్న లారీలను అమ్ముకొని ఓనర్లు డ్రైవర్లుగా డ్రైవర్లు కూలీలుగా జీవిస్తున్నారని ఆవేదన చెందారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే పి ఏ సురేంద్ర ,శ్రీనివాసరావు,బాలాజీల దృష్టికి తీసుకెళ్లగా ఇద్దరు ముగ్గురు కోసం అసోసియేషన్ బలి కావడం తమకు ఇష్టం లేదని లారీల ద్వారా వేలాది కుటుంబాలు బతుకుతున్నాయని గోవిందు ను పిలిచి మాట్లాడినప్పటికీ వారిని కూడా లెక్క చేయకుండా వ్యవహరిస్తున్నారని ఆగ్రహించారు. అంతేకాకుండా టిడిపి నాయకుడి కనుసనల్లో నడుస్తుందని ఆయన దోచుకోవడం దాచుకోవడం చేస్తున్నాడని ఓ పత్రికలో రాయించారన్నారు. ఈ విషయంపై స్పందించిన టిడిపి నాయకుడు ఇందాక తాను అక్రమ సంపాదనకు పాల్పడినని రుజువు చేస్తే అరుగుండు గీయించుకొని ఊరేగుతానని లేకపోతే నీవు అందుకు సిద్ధమని సవాల్ విసిరారు. మితిమీరి మాట్లాడిన ప్రవర్తించిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పెట్టుబడి భారం తగ్గించడానికి అన్నదాత సుఖీభవ పథకం

### – క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : నానాటికి పెరిగి పోతున్న సాగు వ్యయం రైతాంగానికి భారం కాకూడదని, రైతాంగానికి కొద్ది పాటి ఊరట కల్పించడానికి, కూటమి ప్రభుత్వం కేంద్ర నిధులతో కలిపి అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థి క సాయం అందిస్తోం దని శనివారం స్థానిక పాత ఊరులోని సచివాలయం 4లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ పేర్కొ న్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లా డుతూ వ్యవసాయమే ఆధారంగా జీవనం సాగిస్తూ..సమాజానికి అన్నం పెట్టే రైతాంగ సంక్షేమం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే సాగు సమయంలో రైతు ఆర్థిక అవసరాల నిమిత్తం దశలవారీగా కేంద్ర నిధులతో కలిపి ఏడాదికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తోంద న్నారు. గతంలో ఏ ప్రభుత్వము అందిం చని స్థాయిలో రైతాం గానికి ఆర్థిక సాయం అందివ్వడం జరుగు తోందన్నారు. ఈ పథకం నిత్యం కరువు కాటకాలకు గురి అయ్యే సీమ రైతాం గానికి ఊరట అంది స్తుందన్నారు. అన్న దాత సంక్షేమం కోసం పోలవరం, హంద్రీనీవా కాలువ నిర్మాణం కు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే పండ్ల తోటలు పెంపకానికి, యాంత్రిక రణకు, డ్రిప్పు స్ప్రింక్లర్ల ,ఏర్పాటు తదితర రైతాంగ అవసరాలకు పెద్ద ఎత్తున సబ్సిడీలు అందివ్వడం జరుగు తుందని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మండలం లోని



14,000 మంది రైతులు లబ్ధి పొంద దం జరిగిందన్నారు. సాంకేతిక కారణాల వలన అర్హత ఉన్న అన్నదాత సుఖీభవ పథకం పొందని రైతు లకు పథకం వర్తిం చేలా చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ కార్య క్రమంలో దశలవారీగా అమలు చేపట్టడం జరిగిందన్నారు, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా గల అన్ని గ్రామ సచివాల యాలలో ఘనంగా నిర్వహించారు. జొన్నల కొత్తపల్లి లో నిర్వహించిన కార్యక్రమానికి తాసిల్దార్ నారాయ ణస్వామి అధ్యక్షత వహించారు. ఉప్ప లపాడు లో అశ్వత్ రెడ్డి, మలక వేముల క్రాస్ లో మల్లికార్జున, ఎంపీటీసీ మంజునాథ్ కూటమి నాయకులు పాల్గొన్నారు. స్థానిక సచివాలయంలో నిర్వహించిన కార్య క్రమంలో తుమ్మల సూరి, ఆనంద్, సచివాలయ సిబ్బంది, దీనబంధు రైతు ఉత్పత్తిదారుల సేవా సంఘం సభ్యులు. పలువురు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ పట్టణ నూతన కమిటీ ఎన్నిక

రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాయ దుర్గం పట్టణ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నట్లు రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ తెలిపారు. ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా గౌతమ్, మహమ్మద్ వలి, ఉపాధ్యక్షులుగా సాయి జస్వంత్, అల్తాఫ్, అనిల్, సహాయ కార్యదర్శులుగా రాజేష్, అఖి, కిరణ్, అరవింద్, సభ్యులుగా నవీన్, పవన్, రాజశేఖర్, జాన్, రంజిత్, గణేష్, జయకృష్ణ, ఇర్ఫాన్, చిన్న లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తామని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేసి, విద్యార్థులకు అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు.





## 7న చలో గోవా జయప్రదం చేయండి

### – బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఈనెల 7వ తేదీన గోవాలో నిర్వహించ తలపెట్టిన అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభకు జిల్లావ్యాప్తంగా ఉన్న బీసీ నాయకులు, విద్యార్థులు, మేధావులు, ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్‌బాబు పిలుపునిచ్చారు. శనివారం ఆ సంఘం కార్యాలయంలో 'చలో గోవా' కార్యక్రమ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి, బీసీల డిమాండ్ల సాధన కోసం భవిష్యత్ కార్యాచరణను రూపొందించడానికి గోవాలోని శ్యాంప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు దేశంలోని కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అఖిలపక్ష పార్టీల అధ్యక్షులు, జాతీయస్థాయి నేతలు తదితరులు హాజరవుతారన్నారు. కావున ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, జిల్లా విద్యార్థి అధ్యక్షుడు కేశవ్ కుమార్, జిల్లా యువజన అధ్యక్షుడు మనోజ్ కుమార్, నగర అధ్యక్షుడు భరత్ యాదవ్, గౌతమ్, రామాంజి, ప్రవీణ్, కాశీ, ముఖేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సమావేశాలలోనే పరువు హత్యల నివారణ బిల్లు ప్రవేశపెట్టాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలోనే పరువు హత్యల నివారణ కోసం సుప్రీంకోర్టు చెప్పిన మార్గదర్శకాల ప్రకారం ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టాలని ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వీఎం రవిశంకర్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో సుప్రీంకోర్టు కులాంతర వివాహాలు, మతాంతర వివాహాలు వివాహాలు చట్టబద్ధమైనవని, దేశ శ్రేయస్సు కోసం, దేశ ఐక్యత కోసం చాలా అవసరమని తెలిపారన్నారు. కులాంతర వివాహాలు జరిగినప్పుడు ఎలాంటి వేధింపులు కానీ హింసకు గాని కులాంతర వివాహాలు చేసుకున్న స్త్రీ పురుషుల మీద జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు విడుదల చేసిన సంగతి విధితమే అన్నారు. ఇటీవల కాలంలో తమిళనాడులో, కడప జిల్లా లోని సంఘటనలు ప్రేమించిన అబ్బాయిని తక్కువ కులం వాడని నడిరోడ్డులో పరువు హత్య జరిగిందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఇది ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారులు సుబ్బన్న, సంఘం సభ్యులు సురేష్ బాబు పాల్గొన్నారు.

## నల్ల మాడలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నల్లమాడ, మేజర్ న్యూస్ :మండల కేంద్రం తో పాటు వంకర కుంట, ఇతర గ్రామాలలో గ్రామాలలో శనివారం పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి జన్మదిన వేడుకలనుటీడీపీ పార్టీ కార్య కర్తలు, నాయ కులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వ హించారు. పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న శాసన సభ్యులకు పల్లె సింధూర రెడ్డికి జన్మదిన శుభా కాంక్షలు నాయకులు, కార్యకర్తలు తెలియజేశారు.



# కళామతల్లి ముద్దుబిడ్డలకు ఘన సత్కారం...

### – లలిత కళాపరిషత్‌లో అట్టహాసంగా బళ్లారి రాఘవ జయంతి వేడుకలు...

### – ఆకట్టుకున్న గోవు మా లచ్చి నాటక ప్రదర్శన





అనంతపురం విద్య మేజర్ న్యూస్ : బళ్లారి రాఘవ జయంతి వేడుకలను శనివారం స్థానిక లలిత కళా పరిషత్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి ఆర్ ఓ ములోల, భవిష్యత్తు కార్యదర్శి పద్మజ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బళ్లారి రాఘవ మన జిల్లాకు చెందిన వాడు కావడం ఎంతో అదృష్టం. లలిత కళాపరిషత్ కళాకారులకు చేయూతనిస్తూ అండగా నిలబడుతూ వారిని ప్రోత్సహిస్తూ ఇలాంటి అవార్డులు ఇవ్వడం ఎంతో అభినందనీయం అని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్రస్థాయి లో కళాకారులైన రామలింగేశ్వరరావు భూపతి, ధర్మారావులకు, జిల్లాస్థాయి అవార్డులు మల్లెల జయరాం, వాల్మీకి కులాయకులకు అందజేసి ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం సాంఘిక నాటకం గోవు మా లచ్చి చెరుకూరి సాంబశివరావు రచించిన, భాష దర్శకత్వంలో, కళాకారులు హృదయాలను హత్తుకునేలా సహజ పాత్రలను పోషించారు. కార్యక్రమంలో రామ్ గోవింద్, అరుణ్ బాబు, సుబ్బన్న అస్లాం భాష, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అనర్థదాయకం

### – సూపర్వైజర్ లక్ష్మి



కదిరి టౌన్, మేజర్ న్యూస్:బాల్య వివాహాలు చేయడంవల్ల చిన్న వయసులోని ముసలితనం వస్తుందని, బాల్య వివాహాలు అనర్థదా యకమని ఐసిడిఎస్ లక్ష్మి సూపర్వైజర్ లక్ష్మి దేవి తెలిపారు. ఐసిడిఎస్ సిడిపిఓ రాధిక ఆదేశాల మేర కు శనివారం పట్టణంలోని వివర్స్ కాలనీ లో ఉన్న మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బాల్య వివాహ నిషేధ చట్టంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సమావేశంలో సూపర్వైజర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ మైనర్ వివాహం నేరమని, 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాలని, బాల్య వివాహం చేస్తే చట్టాన్ని అతిక్రమిం చినట్లేనని ద్వారా కేసుల సైతం నమోద వుతాయని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగు తుంటే 1098, పోలీసులకు సమా చారం ఇవ్వాలని సూచించారు. . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు సంధ్య, విజయ కుమారి, మహిళా పోలీస్ కవిత తదితరులు పాల్గొన్నారు. అలాగే తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం పట్టణంలోని జామియా మసీదు అంగన్వాడి కేంద్రం నందు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో సూపర్వైజర్ లక్ష్మి దేవి తల్లిపాల ప్రాముఖ్య తను తల్లులకు వివరించారు.

## రైతులు ఖాతాల్లోకి అన్నదాత పిఎం కిసాన్ నిధులు జమ



నల్లమాడ, మేజర్ న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు రైతన్నలకు వ్యవసాయ పనుల నిమిత్తం అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధులు నేడు ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖల అధికా రులు హాజరై రైతులకు సంబంధించిన విషయాలపై సూచిం చారు. ఈ కార్య క్రమానికి మండల తహసిల్దార్ రంగ నాయకులు, వ్యవ సాయ శాఖ అధికారి అబ్దుల్ ఆక్, వ్యవ సాయ శాఖ సిబ్బంది రైతులు ఉన్నారు. అందులో భాగంగానే నల్లమాడ మండ లానికి అన్నదాత సుఖీభవ 12,722 మంది రైతులకు 63.36కోట్ల రూపా యలు విడుదల య్యాయని, పీఎం కిసాన్ 7,695 మంది రైతులకు ఒక కోటి 53 లక్షల 90 వేల రూపా యలు విడుదలైనట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏ ఈ ఓ.రంగాచారి ,ఎంపీ ఈవోలు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు సిరికల్చర్ అసిస్టెంట్లు తదిత రులు పాల్గొన్నారు.

## రైతుల ఆశలను నెరవేర్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

### –అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ సన్మాన్ కు నిధుల విడుదల



అమడగూరు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని ఎంపీ డీవో కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్య క్రమంలో అన్నదాత సుఖీభవ పథకానికి నిధుల విడుదల కాగా, రైతులలో ఆనందం వెల్లివిరి చింది. భారతీయ జనతా పార్టీ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ రాష్ట్ర కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టు కుంటూ,రూ.13,500 కాకుండా రూ.20,000 వరకు పంట సహాయం అందించేందుకు బడ్జెట్ కేటాయించటం రైతులకు ఒక పెద్ద ఊరటగా మారింద న్నారు.ఈ పథకంలో కేంద్ర ప్రభుత్వం రూ.2000, రాష్ట్ర ప్రభుత్వం రూ.5000 కలిపి మొత్తం రూ.7000 విడుదల చేసినట్లు తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వ రైతు సంకల్పానికి నిదర్శనమని చెప్పారు. .ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి,ఏపీ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సభ్యులు కాలే నాయక్,టిడిపి సీనియర్ నాయకులు కందుకూరి కృష్ణమూర్తి, కృష్ణారెడ్డి, మంజునాథ రెడ్డి, సురేందర్ రెడ్డి,రాజా రెడ్డి,గంగులప్ప రాజా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్‌గా రేవతి ఎంపిక



పరిగి మేజర్ న్యూస్:మండలంలోని శాసనకోట గ్రామానికి చెందిన లేట్ నరసింహమూర్తి కుమార్తె రేవతి శు క్రవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాలలో సివిల్ మహిళా కానిస్టేబుల్ గా ఎంపిక య్యారు. తండ్రి మరణించిన తల్లి గార్మెంట్స్ లో పనిచేస్తూ తమ కుమార్తెను ప్రయోజకురాలు చేయాలన్న సంకల్పముతో కుమార్తె రేవతి పట్టుదలతో ముందుకి వెళ్లాలన్న ఆశయంతో కష్టపడి ఇంట్లోనే చదువుకొని మహిళా సివిల్ పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపిక కావడం ఎంతో సంతోషించదగ్గ విషయమని తల్లి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజాసేవ చేయాలని వృత్తి విషయంలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్నలు పొందాలని ఆకాంక్షించారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారిణి

అమడగూరు, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య అధికారి పై రోజా బేగం,ఇమూ నైజేషన్ అధికారి డాక్టర్ నాగేంద్ర నాయక్ లు శనివారం మండల ప్రాథమిక ప్రాథమిక కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రి ఆవరణలోని పిచ్చి మొక్కలను, గడ్డిని తొలగించాలని వైద్యాధికారిని అపర్ణ ను, సిబ్బందికి డిఎంహెచ్వో ఆదే శించారు. తదుపరి రోగులకు అందుతున్న సేవలను, వాటి రికార్డు లను పరిశీలించారు. ఫార్మసీ ని, ల్యాబ్, కంప్యూటర్ గదిని, వార్డు, కాన్పు గదుల ను పరిశీలించారు. ఈ విషయమై గ్రామ పంచాయతి స్థాయిలో పంచాయతీ కార్య దర్శి వీ.ఆర్. ఓ, మహి ళా కానిస్టేబుల్,అంగన్ వాడి సిబ్బంది, వైద్య సిబ్బంది, తదితరు లతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగా హన కల్పించి, వారిలో చైతన్యము తీసుకురా వాలన్నారు. మందుల కొరత లేకుండా చూసుకొని, రోగులకు గర్భవతులకు, బాలింతలకు ఇతరులకు మెరుగైన సేవలను అందించా లని సిబ్బందిని ఆదేశించారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి నాగేంద్ర నాయక్ సీజనల్ వ్యా ధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సకాలములో గర్భవతులకు, చిన్న పిల్లలకు టీకాలు వేయా లన్నారు, ఆసుపత్రి లోని రికార్డులు, ఆసుపత్రి నిర్వహణ, సిబ్బంది హాజరు పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సి. హెచ్. ఓ. ఫక్రుద్దీన్, స్టాఫ్ నర్సులు అపర్ణ , మల్లిక, సూపర్ వైజర్ లు ఇర్ఫాన్ బాషా, నాగమ్మ, ఫార్మసీ ఆఫీసర్ రాము నాయక్, సిబ్బంది , జయలక్ష్మి, జయలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా జే సురేష్ మాదిగ ఉపాధ్యక్షులుగా జి మహేష్ మాదిగ ఎన్నిక



గుమ్మగట్ట ,మేజర్ న్యూస్:గుమ్మగట్ట మండలంలో గుమ్మగట్టి గ్రామంలో ఉసురు పాటి బ్రహ్మయ్య వ్యవస్థాపక అధ్యక్షులు ఆధ్వర్యంలో నూతన కమిటీ నిర్వహించడం జరిగింది. సందర్భంగా నూతన కమిటీని ఎంపిక చేశారు.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగేదొడ్డి తిప్పేస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి గోవింద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కలేకుర్తి వన్నూరుస్వామి, శనివారం గుమ్మగట్ట ఆర్డిటి స్కూల్లో ఎన్నిక నిర్వహించడం జరిగింది. గుమ్మగట్ట మండలం గుమ్మగట్ట గ్రామంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు బి టి పి జె సురేష్, మాదిగ ఉపాధ్యక్షులు గొల్లపల్లి మహేష్, మాదిగ వర్కింగ్ ప్రెసిడెంట్ సి.తిప్పేస్వామి, కార్యదర్శి రాజు, మైలారి, ప్రధాన కార్యదర్శి మాదిగ రాజశేఖర్, కోశాధికారి మాదిగ .పెన్నయ్య, ప్రచార కార్యదర్శి ఎం .మంజు, కార్యవర్గ సభ్యులు వన్నూరు స్వామి, నూతన కార్యవర్గ సభ్యులతో . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యవర్గ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## హేమావతిలో కొత్త పింఛన్లు పంపిణీ

అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని హేమావతి పంచాయతీ వ్యాప్తంగా ఉన్న భర్త చనిపోయి భర్తకు పెన్షన్ వస్తున్న వితంతు మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త స్పౌజ్ పెన్షన్ వితరణ కార్యక్రమం హేమావతి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు. తిప్పజ్జ, టెంపుల్ చైర్మన్ కరేగౌడ్, మాజీ సర్పంచ్ శివానంద కుమార్ స్వామి, రామచంద్రప్ప మరియు పంచయితీ కార్యదర్శి నరేష్ బాబు పింఛన్ల పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని, సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా శనివారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అన్నదాత సుఖీభవ కార్యక్రమంతో రైతుల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి 7వేల రూపాయలు తో ఆదుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి లకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## మాదక ద్రవ్యాలకు యువతదూరంగా ఉండాలి : ఆర్‌డిఓ

### – యువతకు నషాముక్త భారత్ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్, నిగమా ఫౌండేషన్, ప్రగతి పథం యూత్ అసోసియేషన్,ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శ్రీ కృష్ణదేవరాయ మీటింగ్ హాల్ లో యువత కు నషా ముక్త భారత్ ఫర్ వికసిత భారత్ ప్రాజెక్ట్ పరివర్తన్ అనే కార్యక్రమం పై యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్, ఆర్.డీ.ఓ కేశవ నాయుడు, నిగమా ఫౌండేషన్ సహా వ్యవస్థాపకురాలు వసుంధర, మై భారత్ స్టేట్ కో ఆర్డినేటర్ బిసాతి భరత్, ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపకులు వి. మంజుల వెంకటేష్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ సుంకర రమేష్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్ కుమార్, కాత్యాయని హాస్పిటల్ ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డా. గరుగు బాలాజీ, పాల్గొన్నారు. అతిథులు పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి,జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో యువత అందరూ మొబైల్ ఫోన్, ఇంటర్నెట్ కు బానిస అయ్యి బంగారం లాంటి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. అలాగే యువత ప్రతి చిన్న విషయాలకు మానసిక ,శారీరక ఒత్తిడికి లోనై చిన్న చిన్న వయసులోనే ఆత్మహత్యలను చేసుకుంటారని పేర్కొన్నారు. ఇందులో బాగంగా నిగమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాబోవు కాలంలో జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థలలో



ప్రాజెక్ట్ పరివర్తన మార్పు కోసం పిలుపు అనే నినాదంతో యువతకు నషాముక్త భారత్ పై అనగా మాదక ద్రవ్యాల నివారణ, మొబైల్ ఫోన్, ఇంటర్నెట్ వాడకం పై యువతకు విస్తృతంగా అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నషా ముక్త భారత్ ఫర్ వికసిత భారత్ ప్రాజెక్ట్ పరివర్తన యొక్క కర పత్రాలను ఆవిష్కరించి. అలాగే ఉత్తమ. సేవలు అందించిన స్వచంధ సంస్థలకు నిగమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో లాప్ టాప్ లను అందించారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న యువతీ యువకులకు కేంద్ర ప్రభుత్వం చే జారి చేసిన ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో నిగమా ఫౌండేషన్ సభ్యులు భరణి రాము, పవన్ ఆచారి , రామకృష్ణ, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు అంబరీష్, నాగేంద్ర, మహేంద్ర ధోని , కార్తీక్, ప్రవీణ్ నాయక్, సాయి బాబా కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## సిపిఐ అనంతపురం జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

### – జిల్లా కార్యదర్శి సి. జాఫర్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఈనెల 12, 13 తేదీలలో సిపిఐ అనంతపురం జిల్లా మహాసభలను జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు, ఈ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శి లు పి నారాయణస్వామి, మల్లికార్జున, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఉత్తర్ ప్రదేశ్ కాన్పూర్లో 1925 డిసెంబర్ 26న స్థాపించబడిందన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా సంపూర్ణ స్వతంత్రం కావాలని పిలుపునిచ్చిన పార్టీ సిపిఐ అని పేర్కొన్నారు. నైజాం వ్యతిరేకంగా, పెట్టి చాకిరికి వ్యతిరేకంగా పది లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి పెట్టిన పార్టీ సిపిఐ కె ఘనత దక్కిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 1936 అనంతపూర్ జిల్లాలో ఐదు కల్లు సదాశివం, నీలం రాజశేఖర్ రెడ్డి, డీకే ఆదినారాయణ రెడ్డి లు పెత్తందారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు పేద ప్రజల పక్షాన వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. అందులో భాగంగా జిల్లాలోని మండల



స్థాయి నియోజకవర్గాలలో సభలు నిర్వహించుకోవడం జరిగిం దన్నారు. ఈనెల 12 13 తేదీల్లో జిల్లా మహాసభలను ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పరిపాలనలో ప్రజలపై భారాలు, ప్రజలకు ఇచ్చిన హామీల వైఫల్యాలు, రాష్ట్ర అభివృద్ధి, జిల్లా సమగ్ర అభివృద్ధికి తీసుకోవలసిన అంశాలపై ఈ నెల 12, 13 తేదీలలో జరిగే మహాసభలలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనన్నట్లు తెలిపారు. ఈ మహాసభలలో సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, కత్తి నారాయణస్వామి, రాజేష్ గౌడ్, సంతోష్ కుమార్, పద్మావతి, పెద్దయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయి స్వామి, ఇన్సాఫ్ నాయకులు అలిపిర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల సైన్స్ అధ్యాపకులకు శిక్షణ

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్ విద్య లో నూతన సంస్కరణలలో భాగంగా ఆగస్టు మాసం నుండి డిసెంబర్ మాసం వరకు సైన్స్ అధ్యాపకులైనటువంటి గణితము, భౌతిక శాస్త్రము రసాయన శాస్త్రము, జీవశాస్త్రం అధ్యాపకులకు ప్రతి శనివారం శిక్షణ కార్యక్రమం ను ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు అనంతపురం లో ఏర్పాటు చేశారు. ఈ శిక్షణలో అధ్యాపకులకు 2025 - 26 అకాడమిక్ ఇయర్ లో ఇంటర్మీడియట్ బోర్డ్ తీసుకువచ్చిన నూతన సంస్కరణలో భాగంగా మొదటి సంవత్సరం విద్యార్థులకు సిలబస్ లో మార్పు క్వశ్చన్ పేపర్లలో మార్పు ఎలక్టివ్ సబ్జెక్ట్స్, అడిషనల్ సబ్జక్ట్స్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు, ఈ పి ఏ సెట్ , జేఈఈ మెయిన్స్, నీట్ లాంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను ఏ విధంగా సన్నద్ధం చేయాలో అధ్యాపకులకు శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ శిక్షణకు జిల్లా రిసోర్స్ పర్సన్స్ గా గణిత శాస్త్రం లో కృష్ణ కుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పామిడి, శ్రీలక్ష్మి గణిత శాస్త్ర అధ్యాపకులు ప్రభుత్వ జూనియర్ కళాశాల అనంతపురం, సుబ్రహ్మణ్యం గణిత శాస్త్ర అధ్యాపకులు ప్రభుత్వ



జూనియర్ కళాశాల అనంతపురం, భౌతిక శాస్త్రం నందు లక్ష్మీ రంగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల నార్పల, మల్లికార్జున ఎస్ ఎస్ జి ఎస్ ఎయిడెడ్ జూనియర్ కళాశాల గుంతకల్ , రసాయన శాస్త్రంలో నారాయణస్వామి ఎస్ ఎస్ జి ఎస్ ఎయిడెడ్ జూనియర్ కళాశాల గుంతకల్, పి రమేష్ ప్రభుత్వం జూనియర్ కళాశాల ఉరవకొండ ,వృక్ష శాస్త్రం నందు డాక్టర్ రామాంజనేయులు ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాత ఊరు, అనంతపురం, జంతు శాస్త్రం లో ఎన్. వెంకటస్వామి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆత్మకూరు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య

అమరాపురం మేజర్ ఆగస్టు న్యూస్ 02: మండల పరిధిలోని ఆలదపల్లి గ్రామానికి చెందిన కేంచమ్మ (59) అనే మహిళ అప్పుల బాధతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల మేరకు మృతురాలు డ్వాక్రా మహిళా సంఘం మరియు బయట వ్యక్తులతో సుమారు 4 లక్షల పైచిలుకు అప్పు చేయడం ఆ అప్పును తీర్చడానికి కొడుకు బెంగళూరుకి వెళ్లి కూలీ పని చేస్తున్నాడని మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకుందని స్థానిక ఏఎస్ఐ రామాంజనేయులు తెలిపారు.

## ప్రెస్ పోలీస్ స్టిక్కర్లు వేసుకొని చలామణి అవుతున్న ద్విచక్ర వాహనాలపై విస్తృత తనిఖీలు



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని వన్ టౌన్ పరిధిలో గత కొన్ని రోజులుగా ఫేక్ ప్రెస్, పోలీసు, స్టిక్కర్లు వేసుకొని చలామనవుతున్న ద్విచక్ర వాహనాలపై తనిఖీలు నిర్వహించి జరిమానాలు వేశారు .విజువల్ పోలీసింగ్ చేశారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వన్ టౌన్ పరిధిలో త్రిబుల్ రైడింగ్ పై ప్రత్యేక డ్రైవ్ చేస్తున్నట్లు తెలియజేశారు

## అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం



మడకశిర, మేజర్ న్యూస్: అన్నదాతల కళ్ళలో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని నియోజకవర్గ చిరు పవన్ అభిమానుల సంఘం అధ్యక్షుడు,జనసైనికుడు వెంకటేష్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్నదాత-సుఖీభవ - పీఎం కిసాన్ 2025 - 2026 మొదటివిడత పంపిణి కార్యక్రమంలో భాగంగా శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా 43,300 మంది రైతులకు 29 కోట్ల 52 లక్షల రూపాయల మొత్తాన్ని కూటమి ప్రభుత్వం జమచేయడం తో నియోజకవర్గ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతులకు సకాలంలో పెట్టుబడి పెట్టుకోవడానికి ఏడాదిలో కూటమి ప్రభుత్వంలో రైతులకు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాలను అందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు మడకశిర నియోజకవర్గ రైతుల తరపున ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## తల్లిపాలే శ్రేయస్కరం



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం ఉంటాయని వైద్యులు శ్రీనివాస్ బాబు త్రివేణి పేర్కొన్నారు మండలంలోని కిష్టపడులో శనివారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగాయి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు మురిపాలు పట్టించాలని అప్పుడే బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు అనంతరం ఆయన పాల విశిష్టత గురించి తెలియజేసి గ్రామంలో ర్యాలీ ప్రదర్శన చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య బోధకుడు విజయభాస్కర్ ఆరోగ్య విస్తరణ అధికారి ఓబులమ్మ ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి అంగన్వాడి ఆశా కార్యకర్తలు రమాదేవి అనంతమ్మ సావిత్రి విమల పాల్గొన్నారు

## జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలోపితానికి కృషి

### - మైదుకూరు ఆంజనేయులు



తాడిపత్రి, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణ శాఖ ఆధ్వర్యంలోభారతీయ జనతా పార్టీ రాష్ట్ర లీగల్సన్ కన్వీనర్ పి.వీ ప్రతాప్ రెడ్డి మరియు జాతీయ కౌన్సిల్ మెంబర్ కర్నూలు జిల్లా ఇన్చార్జి జంగం రెడ్డి అంకల్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనటువంటి మైదుకూరు ఆంజనేయులు ను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారి ఇరువురు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో కష్టపడే పని చేసే వారికి తప్పకుండా మంచి పదవులు వస్తాయని , పట్టణంలో ఏ బాధ్యత ఇచ్చినా కూడా ఎంతో క్రమశిక్షణగా ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తూ.. ముక్య%శీ%గా తాడిపత్రి పట్టణ సమస్యల మీద అనునిత్యం పనిచేస్తూ భారతీయ జనతా పార్టీని ముందుకు తీసుకెలుతూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం చాలా సంతోషకరమైన విషయమని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు హరీష్ రెడ్డి,తాడిపత్రి నియోజకవర్గ ఇంచార్జి రంగనాథ రెడ్డి,పట్టణ అధ్యక్షులు కృష్ణమోహన్, జిల్లా గ్రంధాలయ కన్వీనర్ గంగాధర్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు చెన్నా రంగనాయకులు మాజీ మండల అధ్యక్షుడు రాంబాబు, రూరల్ అధ్యక్షుడు శేష నందరెడ్డి, మహిళా మోర్చా జిల్లా నాయకూరాలు విజయలక్ష్మి,అమరవాణి, చేనేత జిల్లా కన్వీనర్ నారాయణస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఓబుల్ రెడ్డి, భీమా లింగేశ్వరా రెడ్డి, రాజారెడ్డి,నాగేశ్వర రావ్, వేణు వంశీ, రంగ,పద్మ ఆనంద్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

### సర్వ సభ్య సమావేశంలో పలు ప్రజా సమస్యలపై

# అధికారులను నిలదీసిన సర్పంచులు

### - సభా వేదికపై మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు కూర్చోవచ్చా...?

### - ప్రశ్నకు సమాధానం లేక మౌనం పాటించిన ఎంపీడీవో

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రంలోని శనివారం ఎంపీడీవో కార్యాలయం నందు ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశమంత కూడా ప్రజల సమస్యలపై గ్రామాల పంచాయతీలు సమస్యల నుండి రచ్చ రచ్చగానే సాగింది. సభ జరుగుతుండగా సర్పంచ్ హనుమంత్ రెడ్డి గ్రామపంచాయతీ మండలంలోనే పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలంటూ సభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాలలో సంబంధిత అధికారులు సక్రమంగా ప్రజల సమస్యల పరిష్కారానికి నోచుకోలేదంటూఅధికారులను ప్రశ్నిస్తుండగా సభలో అధికారులకు సభాధ్యక్షులు వత్తాసు పలకడం ఏంటని ప్రజా సమస్యల మీకు పట్టవా అంటూ ఎంపీపీని ప్రశ్నించారు. దాంతో సర్పంచ్ హనుమత్ రెడ్డి



పలు ప్రజా సమస్యలపై అడిగిన ప్రశ్నలకు మండల అధికారులు సమాధానం చెప్పలేక మౌనంగా మిన్నకుండి పోవడంతో సభ అర్ధాంతరంగా ముగిసిపోయింది.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

### - ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి - అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

తాడిపత్రి, మేజర్ న్యూస్ :కూటమి ప్రభుత్వం ప్రకటించిన "సూపర్ సిక్స్" హామీల్లో కీలకమైన 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అగ్రికల్చర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కార్యక్రమానికి హాజరయ్యారు. జెసి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా ప్రతి రైతుకు సంవత్సరానికి 20 వేలు పెట్టుబడి కింద ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఈ 20 వేలును మూడో విడతలు గా ఇవ్వడం జరుగుతుందని తెలియ జేయడం జరిగింది. మొదటి విడతలో రాష్ట్రం ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రూ.5,000 చొప్పున కేంద్రం ఇచ్చే రూ.2 వేల పీఎం కిసాన్ సాయంతో కలిపి ఒక్కో రైతుకు మొత్తం రూ.7,000 చొప్పున రైతుల ఖాతాలోకి నేరుగా జమ కానున్నాయి అన్నారు.జమ అయిన నగదును రైతులకు కావలసిన విత్తనాలు మరియు పురుగు మందులకు వినియోగించుకోవాలని కోరారు. అంతేకాకుండా ఈ మధ్యకాలంలో డ్రోన్ల వినియోగం ఎక్కువైందని ఇవి మన ప్రభుత్వం 80శాతం సబ్సిడీతో రైతులకు ఇవ్వడం జరుగుతుంది అని వీటిని సద్వినియోగం



చేసుకోవాలని కోరారు.క్రాప్ ఇన్సూరెన్స్ ను ఈనెల 15 తేదీ వరకు కట్టే విధంగా చూడడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. వ్యవసాయ యాంత్రీకరణలో రైతులకు త్వరలో మినీ ట్రాక్టర్లు పెద్ద ట్రాక్టర్లు వ్యవసాయానికి సంబంధించిన పనిముట్లు త్వరలో ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రెగ్యులర్ రవి,స్థానిక వ్యవసాయ అధికారి ఆంజనేయులు, పెద్దవడుగూరు మండల వ్యవసాయ అధికారి మునికృష్ణ, నియోజకవర్గ పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాల తోడ్పాటు

### అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల్లో ఆనందం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాల తోడ్పాటుగా ఉంటుందని తెదేపా నాయకులు మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప తెలిపారు. మండలంలోని లత్తవరం రైతు సేవా కేంద్రంలో శనివారం పంచాయతీ కార్యదర్శి శోభన్ బాబు ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ సాయం విడుదల ప్రత్యక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లత్తవరం రైతు సేవ కేంద్రం కింద 726మంది రైతులకు తొలి విడత పెట్టుబడి సాయం మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప రైతులతో కలిసి స్వర్గీయ నందమూరి తారక రామారావు, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ గౌరవ సభ్యులు, కూటమి పార్టీ నేతలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం

కనేకల్లు, మేజర్ న్యూస్ : బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ డాక్టర్ సౌందర్య సూచించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కనేకల్ గ్రామంలో అంగన్వాడి సెంటర్లో అవగాహన కల్పించారు. తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ బిడ్డకు అందించవలసిన ముర్రుపాలను, వాటిలో ఉండే పోషకాలను వివరించారు. తల్లి పాలు ఇవ్వడం వల్ల బిడ్డకు, తల్లికి కలిగే లాభాలను చెప్పారు. తల్లి తీసుకోవలసిన ఆహార నియమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌందర్య, ఎం ఐ హెచ్ పి వెన్నెల, ఆశ వర్కర్స్ ఇతరులు పాల్గొన్నారు.

## మట్కా బీటర్లు అరెస్ట్

### - నగదు, మట్కా చీటీలు స్వాధీనం



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలో మట్కా స్థావరాల పై పట్టణ పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. పోలీసుల వివరాల మేరకు ఎస్సై గౌస్ బాషా తన సిబ్బంది తో కలిసి పట్టణంలో పలుచోట్ల మట్కా నిర్వహణ స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భాగంగా 5 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి నగదు1 లక్ష71 వేలు 600రూపాయలు, 25మట్కా చీటీలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ సాయి ప్రసాద్ తెలిపారు.మట్కా నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## రాధాస్వామి స్కూల్లో జాతీయ పతాక నిర్మాత జన్మదిన వేడుకలు

కుందుర్పి, మేజర్ న్యూస్ : భారతదేశ జాతీయ పతాక నిర్మాత, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు పింగళి వెంకయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రాధాస్వామి పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీలరాజు అధ్యక్షతన శనివారం పింగళి వెంకయ్య జన్మదిన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు ఉంచి పూజ నిర్వహించి జన్మదినాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ జాతీయ పతాక నిర్మాత పింగళి వెంకయ్య జాతీయ జెండా నిర్మించారని,తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## నగర పాలక సంస్థ కమిషనర్‌ని కలిసిన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాల నాయకులు

అనంతపురం సిటీ మేజర్ న్యూస్: అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి ని కలిసి ఇటీవల విడుదలైన వార్డు సచివాలయ ఉద్యోగుల అనంతపురం జిల్లా సీనియార్టీ లిస్టు నందు కొన్ని పొరపాట్లను సరి చేయవలసిందిగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా 1)డేటాఫ్ జాయినింగ్ లో కొన్ని మున్సిపాలిటీ నందు ప్లేస్మెంట్ ఆర్డర్ కన్నా ముందు తారీకు వేయడం జరిగింది. 2) ఏపీపీఎస్సీ ద్వారా డిపార్ట్మెంట్ టెస్టులు పాస్ అయిన వారిని కూడా పాసు కాలేదని పేర్కొన్నారు వీటిని సరి చేయాలని కోరడం జరిగింది. 3) అనంతపురం జిల్లా వార్డ్ సచివాలయ ఉద్యోగుల్లో స్లైడింగ్ కానీ వారిని అయినట్లు పొందుపరిచినారు వీటిని సవరించాలని తెలియజేశాము. 4) లోకల్ జిల్లా విషయానికి సంబంధించి కొందరి ఉద్యోగులకు గ్రామం , మండలం పేర్లు పేర్కొన్నారు వీటిని సరిచేయాలని పేర్కొన్నాము. 5) కొంతమంది ఉద్యోగులకు విద్య అర్హతలు పేర్కొనలేదు వీటిని సవరించాలని కోరినాము. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాల నాయకులు డి సుధాకర్, వి లక్ష్మీనారాయణ, బి రామకృష్ణ, యు మల్లికార్జున, చీరాల చంద్ర, ఏ శివ శంకరయ్య, రవికుమార్, యాగంటయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు



లేపాక్షి మేజర్ న్యూస్ :మండలంలోని ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలలో పని చేస్తూ..పదోన్నతి పొంది మడకశిర మండలానికి పి శ్రీనివాస రెడ్డి బదిలీ కాగా, ఎంఈవోలు నాగరాజు నాయక్ , కుళ్లాయప్ప, ఉపా ధ్యాయ జేఏసీ, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు అందరూ ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా ట్రాన్స్ఫర్ అయిన పి.శ్రీనివాస్ రెడ్డి గారు ఉప్పర పల్లిలో గంగమ్మ దేవా లయం నిర్మించుటకు తన వంతు సాయంగా 5,116 రూపాయలు గ్రామస్తులకు ఇవ్వడం జరిగింది. అలాగే ఉప్పరపల్లి పాఠశా లలో చదివే విద్యార్థిని విద్యార్థులందరికీ నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది.

## గొంగటిపల్లి తల్లిపాలు వారోత్సవాలు



లేపాక్షి మేజర్ న్యూస్: లేపాక్షి మండల లోని గొంగటిపల్లిలో తల్లిపాలు వారోత్స వాలు కార్యక్రమం శనివారం నిర్వహిం చారు. అంగన్వాడి తల్లులకు తల్లిపాలు గురించి అలాగే బిడ్డ పుట్టిన గంటలోపు మురిపాలు త్రాగిం చాలి ఆ మురిపాలు లో వ్యాధి నిరోధకశక్తి తగినంత ఉపయోగాలు ఉంటాయని తల్లి పాలు బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వా లి తగిన ఆహారం అంగన్వాడి సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడి సిబ్బంది మంజుల, సునీత, స్కూలు ఉపాధ్యా యులు శేషు బాలు, మంజుల, ఏఎన్ఎం జ్యోతి, ఆశ నాగమణి, తల్లులు గ్రామస్తులు ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శనివారం మండల కేంద్రంలో టీడీపి నాయకులు, కార్యక ర్తలు పెద్ద ఎత్తున నిర్వహించారు. సందర్భంగా నాయ కులు కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణ, కొండక మర్ల, స్థానిక టిడిపి కార్యాలయం లో కూడా ఏపీ నాయకులు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చడం జరిగింది. వీటి తోపాటు మండలం లోని పలు గ్రామాల్లో తెదేపా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా కేకు కోసి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, శివారెడ్డి, మైనార్టీ నాయకులు నిజాం వలి, సుధాకర్, రామంజి, బీసీ కార్యదర్శి అంజనప్ప, మహేష్ రెడ్డి, సునీల్, సర్పంచ్ సునీతా బాయి, గంట శ్రీనివా సులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిపాలతో బిడ్డకు ఎన్నో ఉపయోగాలు : సిడిపిఓ

నల్లమాడ, మేజర్ న్యూస్ : తల్లిపాలు బిడ్డకు ఎన్నో ఉపయోగాలు ఉంటాయని ఓబుల దేవరచెరువు ఐసి డిఎస్ క్లస్టర్ సిడిపిఓ గాయత్రీ దేవి అన్నా రు. శనివారం మండల కేంద్రంలో అంగనవాడి సెంటర్లనందు పిల్లల తల్లులకు తల్లిపాల వారోత్సవాలు భాగంగా పిలుపుని చ్చారు. ఈ కార్య క్రమం జిల్లా అధికా రుల ఆదేశాలతో నిర్వహించినట్లు తెలిపారు. తల్లిపాల వారోత్సవాల కార్యక్ర మంలో భాగంగా రెడ్డిపల్లి పీహెచ్ సి వైద్య అధికారిని డాక్టర్ దీప్తి హాజరయ్యారు మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తాపడం వలన పోషక విలువలు పెరగడమే కాకుండా రోగ నిరోధక శక్తి కూడా ఉంటుందని తల్లిపాలు కల్తీ లేని పాలన్నారు. చిన్న పిల్లలకు తల్లిపాలు ఎన్నో ప్రయోజన ప్రయోజనాలు చేకూరుస్తాయన్నారు. పుట్టిన చిన్నపిల్లలు కు. ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించడం ప్రయోజ నకరంగా ఉంటుందన్నారు. తల్లి పాలు పట్టించడం వలన రొమ్ము క్యాన్సర్ వ్యాధి నుండి నిర్మూ లించవచ్చును అన్నారు. ప్రతి అమ్మ తల్లిపాలు బిడ్డకు పట్టించిఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం నల్లమాడ క్రాస్ సమీపంలో పిల్లల తల్లుల ఇళ్ల వద్దకు వెళ్లి మొక్కల నాటి కార్యక్రమాన్ని అంగ న్వాడీ కార్యకర్తలు, ఆయాలు, సిడిపిఓ గాయత్రి దేవి నిర్వ హించారు. ప్రతి బిడ్డకు ఒక మొక్క నాటడం వాటిని సంరక్షించడం వలన ప్రయోజనం ఉంటుం దన్నారు. మొక్కల సైతం బిడ్డలతో సమానంగా పెంచడం వలన ప్రకృతికి ఎంతగానో ఉపయో గపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సూప ర్వైజర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడి కార్యకర్తలు పద్మావతి, గాయత్రి, నాగేశ్వ రమ్మ, గంగాదేవి ఆయాలు ఆశ వర్కర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# ఘనంగా అఖిల భారతీయ సమాగం 5వ వార్షికోత్సవం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం చిలమత్తూరు, లేపాక్షి, పరిగి మండలాలలో గల దివ్యాంగ చిన్నారులకు అఖిల భారతీయ సమాగం 5వ వార్షికోత్సవం సందర్భంగా మెడికల్ అసెస్మెంట్ క్యాంపు హిందూపురం పట్టణంలో స్థానిక ఎంజీఎం పాఠశాల ఆవరణంలో ఉన్న భవిత కేంద్రం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ అసెస్మెంట్ చేసుకున్న పిల్లలకు జనవరిలో వారి వైకల్యంకి తగు రీతిలో వారికి అలింకో వారు, వారికి అవసరమైన హియరింగ్ హెడ్స్, వీల్ చైర్లు, వాకింగ్ స్టిక్స్, వినికిడి యంత్రాలు, దృష్టి లోపంనకు మరియు ఆర్థోకి సంబధించిన తదితర పరికరాలను అందిస్తుందని, తల్లిదండ్రులు కూడా పిల్లలలో మనోధైర్యం నింపే విధంగా వారిని తయారుచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఈ.డి.



ఆనంద్ బాబు, ఎంఈఓ లు గంగప్ప, ప్రసన్న లక్ష్మీ, ఎంజిఎం హెచ్.ఎమ్. రంగనాయకులు, దుర్గాబాయ్ దేశ్ ముఖ్ హెచ్.ఎం. సూర్యనారాయణ, ఉపాధ్యాయులు ఐఇఆర్పిలు లలిత నందిని ఇతర మండలాల ఐఆర్పీలు అలింకో డాక్టర్లు ఫిజియో తెరపిస్టులు పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## నామినేషన్ వేసేందుకు వెళితే దాడులు చేయడం దారుణం



అనంతపురం, మేజర్ న్యూస్ : చితూర్ జిల్లా, కుప్పం నియోజకవర్గం. రామకుప్పం మండలం లో ఎంపీటీసీ బై ఎలక్షన్ సందర్భంగా నామినేషన్ వేయడానికి బయలు దేరిన. చితూర్ డీసీసీ అధ్యక్షులు. పోటుగారి భాస్కర్ ని.. ఏపీసీసీ సెక్రటరీ, పలమనేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ శివశంకర్ ఎంపీటీసీ అభ్యర్థి గీత పై జరిగిన దాడి చేసి వారి వాహనాలు ధ్వంసం చేసి. భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది...దీన్ని అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు మధుసూదన్ రెడ్డి, ఆదేశాల మేరకు, తీవ్రంగా కండిస్తున్నాం. భవిష్యత్ లో ఇలాంటి చర్యలు పునరతమ్ కాకూడదాని టీడీపీపార్టీ ని కూటమి ప్రభుత్వంన్ని ఏచారిస్తున్నాం....ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు... ఈ ప్రసాద్ రెడ్డి.. మైనారిటీ నాయకులు షఫీ.. కనగానపల్లి మండలనాయకులు నాగేంద్ర.. సునీల్.. పరమేష్ , క్రాంతిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### కరపత్రాల విడుదలలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున



రాయదుర్గం, మేజర్ న్యూస్: ఈనెల 12,13 తేదీల్లో జిల్లా కేంద్రంలో నిర్వహించే సీపీఐ 25వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం జిల్లా మహసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్, ఏపీ రైతు సంఘం తాలూకా ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి, సీపీఐ పట్టణ కార్యదర్శి రవి, నాయకులు తేజ, ప్రతాప్, అశేక్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాతృశ్రీ వృద్ధా శ్రమంలో అరుణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు..



అమడగూరు, మేజర్ న్యూస్: మండలం లోని గుండువారిపల్లి పంచా యతీ గాజుల పల్లి కూడలిలో ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్ర మం నందు ఓడిసికి చెందిన వీరబ్రహ్మేం ద్రస్వామి జ్యువెలరీ శంకరాచారి ప్రమీల కుమారుడు అరుణ్ కుమార్ పుట్టిన రోజు సంద ర్భంగా శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు అలాగే చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వాహ కురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ అరుణ్ కుమార్ కి పుట్టినరోజు శుభా కాంక్షలు తెలుపు తూ వారు వారి కుటుంబ సభ్యులు ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని ఆశ్రమం తరపున వృద్ధుల తరపున తెలియజే శారు.

## పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో దుర్గం యువకుల ప్రతిభ

రాయదుర్గం, మేజర్ న్యూస్: ఏపీ పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలు శుక్రవారం విడుదల కాగా, అందులో రాయదుర్గం పట్టణానికి చెందిన ఇద్దరు యువకులు పోలీసులుగా ఎంపికయ్యారు. చదువు పట్ల ఏకాగ్రత, ఉద్యోగం సంపాదించాలన్న శ్రమ, పట్టుదలే ఆ యువకులకు విజయం చేకూర్చింది. పట్టణానికి చెందిన గాజుల నాగరాజు కుమారుడు గాజుల రాకేష్, బీఎస్సీ పూర్తి చేసి, తండ్రి వ్యాపారంలో చేదోడు వాదోడుగా ఉన్నాడు. అలాగే పట్టణంలోని ఆత్మకూరు వీధిలో నివశించు స్టీల్ ఆదం అల్లుడు, షేక్ మొహమ్మద్ అనంతపురం లో ఎంబీఏ పూర్తి చేశాడు. ఈ ఇద్దరి యువకులు పోలీస్ జాబ్ కు ఎంపిక కావడంతో కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.



